జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 04 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 57 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత ఋతువు , సూర్యోదయం : 05:56 AM , సూర్యాస్తమయం : 06:36 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్

**వరుసగా రెండోసారి ఎన్నిక.. మోడీ అభినందన**

సిడ్నీ,మే3(ప్రజాజ్యోతి): ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ అల్బనీస్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. ప్రతినిధుల సభలోని 150 స్థానాలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు క్రమంలో

మిగతా1 2లో..

## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

**పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక**

హైదరాబాద్,మే3(ప్రజాజ్యోతి): తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా

మిగతా 2లో..

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

## దాన్ని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నాం

దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం

మరోమారు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ

అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియా సమావేశం



న్యూఢిల్లీ,మే3(ప్రజాజ్యోతి): మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోడీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి

మిగతా 2లో..

## మిస్ వరల్డ్ పోటీలకు భారీగా ఏర్పాట్లు

- లోటుపాట్లు లేకుండా చూడాలని సీఎస్ ఆదేశం
- హైదరాబాద్ చేరుకున్న మిస్ కెనడా సుందరి



హైదరాబాద్,మే3(ప్రజాజ్యోతి): ఈ నెల 10వ తేదీ నుండి హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ 2025కు సంబంధించిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉ న్నతాధికారులతో శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి – టె–లికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇటివల నిర్వహించిన సమీక్ష సమావేశంలో సూచించిన విధంగా చేపట్టిన ఏర్పాట్ల పై సవివరమైన నివేదికను అందించాలని సీఎస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి వచ్చే అతిథులకు ఎటు–వంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు– చేయాలని పోలీసు శాఖ ను ఆదేశించారు. విమానాశ్రయం, హోటల్స్, అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించే వేదికల వద్ద గట్టి భద్రతను కల్పించాలన్నారు. పోటీ–దారుల కోసం సవివరమైన బుక్‌లెట్ సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను

మిగతా 12లో..

# రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి

ఈనెల 5న హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మే3(ప్రజాజ్యోతి): రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకు స్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్ , హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయి హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు

మిగతా 2లో..



# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

- అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు
- పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే
- యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన

హైదరాబాద్,మే3(ప్రజాజ్యోతి): పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

మిగతా 2లో..






## ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

**రైతులకు అందిస్తున్న సహకారంతోనే సాధ్యం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

హనుమకొండ,మే3(ప్రజాజ్యోతి): ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై

మిగతా 12లో..

## తమిళ జాలర్లపై సముద్ర దొంగల దాడి

**17మంది మత్స్యకారులకు గాయాలు**

చెన్నై,మే3(ప్రజాజ్యోతి): చేపలు పట్టేందుకు వెళ్లిన తమిళనాడు మత్స్యకారులపై సముద్రపు దొంగలు దాడి చేశారు. ఈ ఘటన శుక్రవారం కోరమండల్ తీరంలో జరిగినట్లు తెలుస్తోంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని నాగపట్నం జిల్లాకు చెందిన 30 మందికి పైగా మత్స్యకారులపై కోరమండల్ తీరంలో చేపలు

మిగతా 12లో..

# కేంద్రం కులగణన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం విజయం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం,మే3(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిగా కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టు–కుని ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో కులగణనను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. కానీ అప్పట్లో కేంద్రం స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్టు– తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## మద్యం నియంత్రణతోనే నేరాలకు అడ్డుకట్ట!

భారీగా మద్యం అమ్మకాలు సాగాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. మద్యంతో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రభుత్వాలు గమనించడం లేదు. మద్యం ఆదాయంతో కిలో రూపాయి బియ్యం, పెన్షన్లు ఇవ్వడానికి, ఉచి పథకాలకు ప్రభుత్వాలు అలవాటు పడ్డాయి. అందుకే మద్యనిషేధాన్ని అమలు చేయడం లేదు. తాగి చచ్చినా ఫర్వాలేదు... మద్యం అమ్మకాలు సాగాలి.. ఆదాయం పెరగాలన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా లేవు. నిజానికి ఉచిత పథకాలు ఆపితే మద్యం అమ్మకాల వైపుచూడాల్సి రాదు. తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయ వనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది. విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు నాటి సిఎం జగన్ హామీ ఇచ్చి దొల్ల కంపెనీల బ్రాండ్లతో వేలకోట్లు సంపాదించారు. మద్యం కుంభకోణంపై ఇప్పుడు సిట్ విచారణ సాగుతోంది. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. పార్టీ ఏదైనా.. కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు. అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగు తున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. ఏదైనా అరాచక సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. పోలీసలు దర్యాప్తుల్లో ఇదే తేలుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్చనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించుకోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. అందువల్ల యువతకు పని కల్పించడం, ఖాళీగా లేకుండా చూడడం, మద్యంపై నియంత్రణ విధించడం అవసరం అని పాలకులు గుర్తించాలి.

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

మొదటిపేజీ తరువాయి..

మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు



ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

# రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం



మొదటిపేజీ తరువాయి..

ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ- కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్- శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడిందని అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు-, హైదరాబాద్-విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్ల నిర్మాణం కూడా జరుగుతుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు తలెత్తుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం అయితే, నిర్మాణం కూడా ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే, అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది కోట్లతో వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు.



# ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్

మొదటిపేజీ తరువాయి..

అధికార లేబర్ పార్టీ ఇప్పటికే 86 స్థానాల్లో విజయం సాధించి.. మెజార్టీ మార్కు (76) దాటేసింది. శనివారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ గెలుపొందింది. దీంతో 2004 తర్వాత వరుసగా అధికారంలోకి వచ్చిన తొలి ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. మరో మూడేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు. తాము సరిగ్గా రాణించలేదని, ఫలితాల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు. ద్రవ్యోల్బణం, ఇంధన విధానాలు, ఇళ్ల కొరత, వడ్డీ రేట్లలో పెరుగుదల వంటి సమస్యలే ప్రధాన అంశాలుగా ఎన్నికలు సాగాయి. ఓటింగ్ అనంతరం.. ఆల్బనీస్ సర్కారే మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనే అంచనాలు వెలువడ్డాయి. 2022 నుంచి ప్రధానిగా ఉన్న ఆయన.. మరో మూడేళ్లపాటు- ఆ పదవిలో కొనసాగనున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత సమయంలో.. ఆస్ట్రేలియన్లు ఆశావాదం, దృఢ సంకల్పాన్ని ఎంచుకున్నారని తన విజయ ప్రసంగంలో ఆల్బనీస్ తెలిపారు. వరుసగా రెండోసారి ఎన్నికైన ఆల్బనీస్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అఖండ విజయం సాధించి ఆస్ట్రేలియా ప్రధానిగా మరోసారి ఎన్నికైనందుకు అభినందనలు. ఈ తీర్పు మీ నాయకత్వంపై ప్రజల విశ్వాసాన్ని సూచిస్తోందన్నారు. ఇండో- పసిఫిక్‌లో శాంతి, స్థిరత్వం కోసం మన ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లేలా కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నానని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు


మొదటిపేజీ తరువాయి..

ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్తనున్నట్లుపేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉ



త్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు- వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాల్లో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీ-వల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు- వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం



మొదటిపేజీ తరువాయి..

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు. మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

# వక్ఫ్ సవరణ చట్టం పై అపోహ, అనవసర ఆందోళనల వల్ల పేద ముస్లింల కు తీవ్ర అన్యాయం

**వక్ఫ్ సవరణ బిల్లుతో మైనారిటీ మహిళలు, చట్టపరమైన వారసులకు హక్కులు**

**మైనారిటీలోని అన్ని వర్గాలపేదల అభ్యున్నతి**

**ఒకే చట్టం, న్యాయం, రాజ్యాంగం వర్తించకుండా వక్ఫ్ కి సర్వ హక్కులు ధారబోసిన కాంగ్రెస్**

**వక్ఫ్ పై సవరణలుతెచ్చి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మోడీ సర్కార్..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

కరీంనగర్ బ్యూరో, మే 03, (ప్రజాజ్యోతి)
కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమని , అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తు పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున మానకొండూరు బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంలో ఏ విషయంలో అన్యాయం జరిగిందో చెప్పకుండా, మొత్తం సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని వక్ఫ్ కు సర్వ హక్కులు అధికారాలు కట్టబెట్టి , మత ఆస్తుల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక కోర్టును కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ వక్ఫ్ కి సర్వక్కులు దార పోయడం శాపంగా మారాయన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం భూములు క్రయ,



విమర్శించారు. పేద ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్ఫ్ బోర్డు తో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్నివ్యతిరే కిస్తున్నారన్నారు. భారతదేశంలో డిఫెన్స్ కు18 లక్షల ఎకరాలు, రైల్వే కు 12 లక్షల ఎకరాలు, వక్ఫ్ కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లక్షల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్ఫ్ బోర్డు , లక్షల కోట్ల ఆస్తి ,సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. 1954, 1995, 2013లలో దేశానికి ప్రధానులుగా పని చేసిన నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లు విక్రయాలు, గిఫ్ట్ డీడ్ లు చట్టబద్ధంగా జరగాలని చట్టం ఉంటే , వక్ఫ్ కు మాత్రం ఆ చట్టం వర్తించకుండా పోయిందన్నారు.
చట్టం, న్యాయం, ఒకే రాజ్యాంగం ఉండాల్సిన దేశంలో వక్ఫ్ విషయంలో లేకపోవడం దారుణమన్నారు. ఒకసారి వక్ఫ్ వక్ఫ్ బోర్డు తమదే భూమి అని డిక్లేర్ చేసిన, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఆ స్థలం వక్ఫ్ బోర్డుకి చెందుతుందన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్ఫ్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్తో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యేస్థితి వక్ఫ్ కు అధికారం కల్పించారని, దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు.

ప్రపంచంలో ఉన్న ఏ ముస్లిం దేశంలో కూడా వక్ఫ్ లాంటి చట్టం లేదనీ , కానీ కాంగ్రెస్ మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వక్ఫ్ బోర్డుకు సూపర్ పవర్స్ ఇచ్చి దేశంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేశంలో వక్ఫ్ ల్యాండ్ లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రతి గ్రామంలో వక్ఫ్ భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వక్ఫ్ భూములు ఎవరి చేతిలో ఉన్నాయని విషయంపై, లక్షల కోట్ల విలువచేసే భూములు కలిగి , కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన వక్ఫ్ బోర్డు వ్యవహారాలు సక్రమంగా లేకుండా, పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, ఎవరికి జవాబుదారీగా ఉండడం లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్ పై (సవరణ) చట్టం 2025 ప్రవేశపెట్టిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని , సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు , పారదర్శకత, డిజిటలైజేషన్ , అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యల తో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్ఫ్ కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్ఫ్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్ఫ్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్ఫ్ పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు.

# మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి



- 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించాలి
- సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్



**రామకృష్ణాపూర్, మే 03 (ప్రజాజ్యోతి) :** ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తికి పూర్తిగా అనుకూలంగా ఉండే మొదటి త్రైమాసిక కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఏరియాల జనరల్ మేనేజర్ లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో ఆయన ఉత్పత్తి, బొగ్గు రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో సాధించిన బొగ్గు రవాణా 5.66 మిలియన్ టన్నులపై 2.7 శాతం వృద్ధితో ఈ ఏప్రిల్ లో 5.81 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించామని, అలాగే గత ఏడాది ఏప్రిల్ నెలలో సాధించిన 36.18 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ పై 10.6 శాతం వృద్ధితో ఏప్రిల్ లో 40 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ లక్ష్యాలు సాధించాలని ఛైర్మన్ సూచించారు. ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకులో పనిచేసేందుకు సూపర్వైజర్ సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా అక్కడికి పంపించాలని ఆదేశించారు. కొత్తగా నియమించబడిన ఉద్యోగులను భూగర్భ గనుల్లో పనిచేసే విధంగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగిన రీత్యా వీరి నిర్వహణలో నడిపించడానికి ఒక ఓపెన్ కాస్ట్ గనిని ఒక భూగర్భ గనిని ఎంపిక చేయాలని, ముందుగా ఒక పూర్తి షిఫ్టును కేవలం మహిళల చేతనే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణా నాణ్యతపై కూడా ఆయన సమీక్షించారు. నాణ్యత సరిగా లేనట్లయితే బొగ్గు అమ్మకాలు కుంటుబడతాయని, వినియోగదారులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. నాణ్యతపై కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా పూర్తి పనిగంటలు సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ, పర్సనల్)కె.వెంకటేశ్వర్లు, జీఎం (సీపీపీ) ఎ.మనోహర్, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెన్, జీఎం మార్కెటింగ్ రాజశేఖర రావు, కార్పొరేట్ జీఎం లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## బౌద్ధ జాతరను విజయ వంతం చేయండి



**వాంకిడి, మే 03 (ప్రజాజ్యోతి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఈనెల 12న బౌద్ధ పౌర్ణమి,బుద్ధ జయంతి, సందర్భంగా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులో ఏర్పాటుచేసిన లార్డ్ బుద్ధ విగ్రహం వద్ద నిర్వహించే బౌద్ధ జాతరను జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహోల్కర్ కోరారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో బుద్ధ జయంతి గోడ పడుతులను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లా ప్రజలకు సిర్పూర్(టి) పట్టణంలోని నాగమ్మ చెరువులో బౌద్ధ పూర్ణిమ రోజు జరిగే బౌద్ధుల జాతర ఎంతో ప్రాముఖ్యమైనది పేర్గొన్నారు. ఈ సందర్భంగా నాగపూర్ కు చెందిన బౌద్ధ గురు బద్ధంతే బంతే ధర్మసారధి థేరో, చెందిన బంతే బుద్ధ శరన్ ల ఆధ్వర్యంలో బౌద్ధ పూజలు నిర్వహించ బడతాయని,అనంతరం జాతర కొనసాగుతుందని తెలిపారు. బౌద్ధ పౌర్ణమి రోజున బుద్ధ జయంతి ఉత్సవాలు రోజంతా కొనసాగుతాయని అదేవిధంగా జాతర సందర్భంగా రాత్రికి బుద్ధుని జీవిత చరిత్రపై కవ్వాలి సాంస్కృతి కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే సిర్పూర్ తాలూకా బుద్ధ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు విక్రమ్ దుర్గే, వాంకిడి మండల బౌద్ధ సంఘం అధ్యక్షులు జయరాం ఉప్రే, సిర్పూర్ (టి), తాలూకా నాయకులు హిరమన్ కొండగుర్లే,మారుతి, ప్రభాకర్, వాంకిడీ మండల నాయకులు రోషన్,విఠల్,నాగ్సేన్, నారాయణ, చింటు,లడ్డు,మహేష్, రమేష్,రాకేష్,స్వాగత్,యోగు,తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనను స్వాగతించిన బహుజన్ సమాజ్ పార్టీ..



**మందమర్రి, మే 03 (ప్రజాజ్యోతి) :** మందమర్రి జన గణనతో పాటు కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం చట్టం చేయడం పట్ల బహుజన్ సమాజ్ పార్టీ స్వాగతిస్తుందని ఆ పార్టీ కేంద్ర రాష్ట్ర కోఆర్డినేటర్ రామచంద్ర తెలిపారు. పట్టణంలో ప్రెస్ క్లబ్ వేదికగా శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామచంద్ర మాట్లాడారు. ముందుగా ఉగ్రదాడి మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మ శాంతి చేకూరాలని అన్నారు. దాడికి కారణమైన ఉగ్రవాదులను అణిచివేసేందుకు పాకిస్తాన్ దేశానికి బుద్ధి చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ స్వాగతిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేయడానికి చట్టాన్ని రూపొందించిందని అందుకు బహుజన్ సమాజ్ పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్ల కాలంలో ఎప్పుడూ కులగణన చేయలేదని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసిందని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం తప్పుల తడకతో బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తూ జనాభా సంఖ్యను తగ్గించి చూపించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బీసీలకు ఎప్పుడైనా అన్యాయమే జరిగిందని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలనలో మంచిర్యాల జిల్లాలోని ఎమ్మెల్యేలు సైతం అభివృద్ధి వైపు కన్నెత్తి చూడకుండా పాలన సాగుతున్నారు అని అన్నారు. బీసీల అభివృద్ధి మంచిర్యాల జిల్లా అభివృద్ధి కోసం పోరాటం చేసేందుకు బహుజన్ సమాజ్ పార్టీని మరింత బలపరుస్తామని నియోజకవర్గ మండల గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కదాశి రవీందర్, జగన్ మోహన్, ముల్కల రాజేంద్ర ప్రసాద్, గాజుల శంకర్, దుర్గం రాజశేఖర్, కృష్ణ చైతన్య, జోసఫ్, ఈశ్వర్, మల్లేష్, తిరుపతి, వినోద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వీక్లీ పరేడ్ వల్ల పోలీసుసిబ్బందికి సంపూర్ణ ఆరోగ్యం



- విధినిర్వహణతొ పాటు ఆరోగ్య పరిరక్షణ ముఖ్యం
- నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా జ్యోతి) :** జిల్లా పోలీస్ సాయుధ దళ ముఖ్య కార్యాలయం గ్రౌండ్లో పోలీసు సిబ్బందికి నిర్వహించిన వీక్లీ పరేడ్ ను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ వీక్లీ పరేడ్ అనేది సిబ్బందికి, క్రమ శిక్షణ, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందనిఅన్నారు. సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యంఅన్నారు మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి అవకాశం ఉంటుందని అలాగే ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఈ పరేడ్ లో ఏఎస్పీ రాజేష్ మీన ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, ఆర్.ఐ లు రాం నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామ కృష్ణ, ఎస్ఐలు, ఆర్.ఎస్ఐలు, ప్రొబేషనరీ ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన బంజారా విద్యార్థులు







- అంత్యక్రియల్లో పాల్గొన్న అసెంబ్లీ బీఆర్ఎస్ ఇంచార్జీ భూక్యా జాన్సన్ నాయక్
- పెంబి మండల గిరిజన కుటుంబాల్లో విషాద చాయలు

**ఖానాపూర్ మే 3 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం పెంబి మండలంలోని లోతోర్ర తండాకు చెందిన అక్కచెల్లెలు నిన్నరాత్రి బాణావత్ మంజుల, బాణావత్ అశ్వినీలు ఎంసెట్ పరీక్ష రాసి తిరుగు ప్రయాణంలో ఆర్మూరు వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అర్ధరాత్రి ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించి ఎంతో ఉజ్వల భవిష్యత్తు కలిగిన బంజారా ఆడబిడ్డలు చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో మరణించడం తనను తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి తండ్రి ఉపాధి నిమిత్తం మలేషియా వెళ్లగా అనివార్య కారణాల వల్ల అంత్యక్రియలకు రాలేని పరిస్థితిని భూక్యా జాన్సన్ నాయక్ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తెగ వెంటనే స్పందించిన కేటీఆర్ మలేషియా ఉన్నతాధికారులతో మాట్లాడి బాణావత్ రెడ్డి వెంటనే మలేషియా నుంచి ఇండియా వచ్చేలా ఏర్పాట్లు చేశారు. అర్ధరాత్రి నుంచి భూక్యా జాన్సన్ నాయక్ తన సహాయసహకా రాలు అందిస్తూ వైద్యులతో పోలీసులతో మాట్లాడి మరణాంతర పరీక్షల ప్రక్రియ త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టి వారి మృతదేహాలు స్వగ్రామం పెంబి మండలం లోతేర్ర కు చేరేలా అంబులెన్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసారు తండాలో జరిగిన అంత్యక్రియల్లో భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొని కన్న బిడ్డలను కోల్పోయిన తల్లితండ్రుల ఆవేదన తీర్చలేనిదని. మరణించిన మంజుల,అశ్వినీ ల పవిత్ర ఆత్మకు శాంతిని కలిగించాలనీ భౌతికకాయనికి పూల మాలలతో నివాళులు అర్పించి అంత్యక్రియల సహాయార్థం ఆర్థిక సహాయం అందించారు వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా తండాల నాయక్లు బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల అకాల మరణం పట్ల పెంబి మండలంలోని గిరిజన కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోయాయి.

# మొక్కవోని దీక్షతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాదించి కలలను సాకారం చేసుకున్న నాలం వైష్ణవి





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 3, (ప్రజాజ్యోతి) :** ఆమెది మధ్యతరగతి కుటుంబం. తండ్రి చేసే చిన్నపాటి ప్రైవేటు ఉద్యోగం తోనే కుటుంబ పోషణ సాగుతుంది. సమాజంలో ఉన్నతమైన స్థానాన్ని సాదించాలనే తపనతో అటు కష్టపడి చదువుతూ ,పలు ఉద్యోగాలకోసం పోటీ పరీక్షలు వ్రాస్తుంది ఈ క్రమంలోనే చిన్నప్పటి నుండి ఇష్టమైన కూచిపూడి నృత్యం నేర్చుకోవాలనే కుతూహలం దానికితోడు వెతకపోయిన తీగ కాలికి తగిలినట్లుగా ఒక మంచి గురువు లభించింది ఇంకేముంది ఆలస్యం చేయకుండా కూచిపూడి నృత్యం నేర్చుకోవటం ప్రారంభించింది వైష్ణవి. అలాగే చిన్నతనంనుడీ ఏదో సాదించాలనే తపన ఈనాడు తనను వరల్డ్ గిన్నిస్ బుక్ వరకు తీసుకవెళ్ళింది. పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన నాలం వెంకటరమణ-దీపల రెండవ సంతానమైన నాలం వైష్ణవి నిర్మల్లోనే పదవ తరగతి వరకు చదివి కుటుంబాన్ని వదిలి దూరప్రాంతానికి వెళ్ళి చదవటం ఇష్టంలేక నిర్మల్లోనే ఇంటర్ చదివి నిర్మల్ లోనే ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో టీచర్ ట్రైనింగ్ (టీటీసి) పూర్తిచేసుకోవటం ఒక విశేషమైతే అదే నిర్మల్ లో డిగ్రీ కూడ చేయటం మరో విశేషం. తన చదువుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండటం అలాగే తన స్కూల్ నుంచి కళాశాల అధ్యాపకుల వరకు సూచనలు, సలహాలు మరింత ఉపయోగపడ్డాయని అంటుంది. ఇంటర్ చదివే సమయంలో వారది ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలలో కూడ ప్రథమ స్థానాన్ని పొంది ఫౌండేషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన డాక్టర్ మోహన్ కందా చే సత్కారాన్ని పొందటం జరిగిందని తాను తెలిపింది. ఇలాగే తాను కష్టపడి తప్పకుండ గవ్స్ సాదిస్తానంటుంది. గత రెండుమూడు సంవత్సరాలనుంచి అత్యంత కష్టసాధ్యమైన జ్యోతీశాస్త్రం పై మక్కువతో జ్యోతీష్యంకు చెందిన జన్మకుండలిలు వేయటం, జాతకాలు పరిశీలించటం, చిన్న చిన్న ముహూర్తాలు పెట్టటం లాంటి వాటిని కూడ నేర్చుకోవటంతో వైష్ణవి ఒక సవ్యసాచి అనటంలో అతిశయోక్తికాదు. ఈ మధ్యనే తనకు కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చిన గురువు డాక్టర్ శ్రీమతి నవ్యవినయ్ కుమార్ ద్వార పలుచోట్ల నృత్య ప్రదర్శనలు కూడ ఇస్తుంది. హైదరాబాద్ ముచ్చింతల్ లో సమతామూర్తి భగవద్రామానుజ జయంతి ఉత్సవాలలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ద్వార ఆశీస్సులు పొందింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆద్వర్యంలో బాసరలో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనతో పాటుగా ఈమధ్య కాలంలో వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించటం ,అంతటి సంత్కారాన్ని పొందటం తాను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనిదని అంటుంది వైష్ణవి.ఇలా తనకు అభిరుచి కలిగిన వాటన్నింటిలో విజయం సాదిస్తూ తన జీవితాశయమైన ఉన్నత ఉద్యోగాన్ని కూడ పొందాలని కోరుకుందాం జయ విజయీభవ.

## సిసికేమేరాలు ఏర్పాటు చేసుకోవాలి...



**బెజ్జూర్, మే 03 (ప్రజాజ్యోతి) :** మండలకేంద్రంలోని పోలీసు స్టేషన్లో శనివారం సిసికేమేరాల ఏర్పాటు కోసం వ్యాపారస్థులకు ఎస్సై ప్రవీణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సిసి కేమేరాలు ఎంతగానో ఉపయోగపడుతుంది. వ్యాపారస్థులందరు కేమేరాలు పేట్టుకోవాలని తేలిపారు. ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుకు స్పందించిన తహసిల్దార్ దిలీప్ కుమార్



**లక్షెట్టిపేట, మే 3 (ప్రజా జ్యోతి) :** భూ సమస్యలని పరిష్కరించి శాంతి భద్రతల పరిరక్షణ కొరకు జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాపిర్యాదులు విభాగానికి అందుతున్న ఫిర్యాదులకు తక్షణ స్పందన లభిస్తుంది. బాధితులు ఫిర్యాదు చేసిన వారం నుండి 15 రోజుల వ్యవధిలోనే కేసులను అధికారులు పరిష్కరిస్తున్నారు. లక్షట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో పంట కాలువను గ్రామానికి చెందిన బత్తుల మధుకర్ కొంతకాలం క్రితం తన స్వప్రయోజనాల కోసం పూడ్చివేశాడు దీనిపై గతంలో పలుమార్లు గ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా తాను పూడ్చిన కాలువను తిరిగి పునరుద్ధరిస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చారు కానీ సంవత్సరాలు గడుస్తున్న సమస్య పరిష్కారం కాకపోవడంతో బాధిత రైతు వేమునూరి శంకరయ్య గత నెల 22న తహసిల్దార్ దిలీప్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. దీంతో మండల స్థాయి కమిటీ సభ్యులైన తహసిల్దార్ దిలీప్ కుమార్,ఎస్సై గోపతి సురేష్, ఇరిగేషన్ జేఈ రాజేందర్ లు కలిసి శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో సమగ్రంగా విచారణ నిర్వహించారు. అనంతరం బత్తుల మధుకర్ ను పిలిచి పూడ్చిన కాలువను పునరుద్ధరించాలని ఆదేశించారు.దీనికి అంగీకరించిన ఆయన సుమారు లక్ష రూపాయల విలువైన పైపులు ఇతర సామాగ్రి తెప్పించారు. సోమవారం నుంచి పునరుద్దరణ పనులు ప్రారంభించనున్నట్టు తహసిల్దార్ దిలీప్ కుమార్ వెల్లడించారు.ఏళ్లుగా సమస్య పరిష్కారానికిను నోచుకోకుండా ఇబ్బంది పడుతున్న రైతులు తమ సమస్య పరిష్కారంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి

- ఎమ్మార్వో సుజాతకు
- యంగ్ స్టార్ యూత్ వినతి



**ఖానాపూర్ మే 3 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తా లో ఏర్పడిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో సుజాతకు కాలనీకి చెందిన యంగ్ స్టార్ యూత్ అధ్యక్షులు షేక్ షకీల్ ఉపాధ్యక్షులు అల్తాఫ్‌లు వినతి పత్రం అందజేశారు. 400 పేద కుటుంబాలు డబుల్ బెడ్ రూమ్ కాలనిలో నివసిస్తున్నాయని ప్రతి నెల రేషన్ బియ్యం పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరానికి రావాలంటే వ్యయ భారం కలుగుతుందని అన్నారు బియ్యం తీసుకొని రావాలంటే ఆటోకు 100 నుండి 200ల రూపాయల వరకు కిరాయి కలుగుతుందనిఅన్నారు కాలనీవాసుల పరిస్థితులను అర్థం చేసుకొని ఇక్కడే రేషన్ షాప్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మార్వో సుజాత సానుకూలంగా స్పందించినట్లు కాలనీ యంగ్ స్టార్ యూత్ సభ్యులు తెలిపారు.

## రైతుసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- బిర్సాయిపేటలో మహిళా సమాఖ్య వరి ధాన్య కేంద్రం ఏర్పాటు
- ఖానాపూర్ ఎమ్మెల్యే బోజ్జు పటేల్







**ఖానాపూర్ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) :** రైతుల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ శనివారం నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలం బిర్సాయిపేట గ్రామంలో శిరిడి సాయిబాబు మహిళ సమాఖ్య భూపేట, బిర్సాయిపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ...స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు.నేడు మహిళ సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అప్పగించామని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.సన్నలను పండించాలని, సన్నలకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్క రైతు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి రవీందర్,అధికారులు,రైతులు,మహిళ సంఘాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిదిలో నాఖాబంది

- జిల్లా ఎస్పి డా. జానకి షర్మిల





**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 3, (ప్రజా జ్యోతి) :** జిల్లా ఎస్పి డా. జానకి షర్మిల ఆదేశాల మేరకు భైంసా ఎ.ఎస్పి. అవినాష్ కుమార్ నిర్మల్ ఏ.ఎస్పి రాజేష్ మీన ల పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పోలీస్ సిబ్బంది జిల్లా ఎఅర్ సిబ్బంది తో శనివారం సాయత్రం ఒకేసారి నాఖాబంది నిర్వహించారు. సరియైన ఆధారాలు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు పట్టుకోవటం జరిగింది. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం మద్యం మత్తులో వాహనాలు నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్, ఇన్సూరెన్స్ లేని వాహనాల వాళ్ళ జరిగే ప్రమాదాలలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సహాయం అందదు. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన జిల్లా పోలీసులు ఎస్పి ఆదేశాలతో ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అన్ని లాడ్జ్ లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రనే మరియు రోడ్డు ప్రమాదాల నియంత్రనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఒకేసారి నాఖబంది నిర్వహించటం జరిగింది. ఈ తనిఖీల్లో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, జిల్లాలోని ఇనస్పెక్టర్‌లు, ఎస్ఐలు, ప్రొబేషనరీ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల స్పూర్తితో ఐక్య పోరాటాలు చేద్దాం

## – సీపీఎం జిల్లా నాయకుడు శంకర్ నాయక్



**నాగర్ కర్నూల్ మే 3 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** మేడే అమరవీరుల స్పూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహించుకుందామని జిల్లా నాయకుడు శంకర్ నాయక్ పేర్కొన్నారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని సింగారం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు . సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి బక్కయ్య జెండాను ఆవిష్కరించారు. గ్రామానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శంకర్ నాయక్ మాట్లాడుతూ. 8 గంటల పని దినం కోసం అమెరికా దేశంలోని చికాగో నగరంలో హే మార్కెట్లో కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పోరాటం చేసి సాధించుకోవడం జరిగింది. సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా నేడే ఉత్సవాలు పండుగ జరుపుకుంటున్నారు. పెట్టుబడిదారులు పారిశ్రామికవేత్తలు ఈ దేశ సంపదలు కొద్దిచేతి మధ్యలో ఉండటం వల్ల మళ్లీ పని గంటలు పెంచాలని స్వతంత్ర కాలంలో పోరాటం చేసే సాధించుకున్న 64 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ పద్ధతులను తీసుకొస్తూ, అమలు చేసే దానికోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని కార్మిక సంఘాలు వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా అడ్డుకోగలుగు తున్నామన్నారు. మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక అమలు చేసే ప్రయత్నం చేస్తుందని అందుకనే దేశవ్యాప్తంగా మీ విలువైన జరిగే సార్వత్రిక సమ్మెను నాలుగు లేబర్ కోడ్ రద్దుకై జరుగుతున్న పోరాటంలో కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దాంట్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేయడం మత వైశాల్యాలను రెచ్చగొడుతూ రాజకీయ ప్రయోజనాలు పొందడమే బిజెపికి తెలిసిన రాజకీయ విద్య అని వారు అన్నారు. ప్రజలు బిజెపి విధానాలను పసిగట్టకపోతే దేశ ప్రజల భవిష్యత్తు అంధకారమే అవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి రాములు సిపిఎం మండల కార్యదర్శి సైదులు గ్రామ కార్యదర్శి బక్కయ్య, చిన్న అంజనేయ, వెంకటయ్య, రవి, సత్యం, శ్రీను, చంద్రయ్య చంద్రు, తదితరులు ఉన్నారు.

# గన్నీబ్యాగుల కోసం పడిగాపులు





**నర్వ మే 03 – ప్రజా జ్యోతి :-** ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు గన్నీబ్యాగులు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. నర్వ పీఏసీఎస్ కేంద్రం, రాయికోడ్ లోని రైతు వేదిక వద్ద సంచుల కోసం ఎండను సైతం లెక్కచేయకుండా క్యూలో నిల్చొని ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించింది.నర్వ మండల పరిధిలోని రాయికోడ్ రైతు వేదిక వద్ద రైతులు గన్నీబ్యాగుల కోసం పడిన ఇక్కట్లు అంతాఇంతా కాదు. ప్రభుత్వం నర్వ పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాయికోడ్, చిత్తనూర్, కన్మనూరు,పెద్ద కడుమూర్ గ్రామాల రైతులకు గన్నీబ్యాగులు పంపిణీ చేస్తోంది.ఇక్కడే రైతుల ధాన్యం కూడా కొనుగోలు చేస్తుంది.కాగా బ్యాగుల కోసం ఉదయం 6గంటల నుంచే రైతులు క్యూ కట్టారు.ఖాళీ బస్తాల కోసం రైతులు గత మూడు రోజుల నుంచి ఇలాగే ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు.అయితే రైతుల కోసం 20వేల గన్నీబ్యాగులు రావాల్సి ఉందని,సోమవారం వరకు వచ్చే అవకాశం ఉందని పీఏసీఎస్ అధికారులు చెప్పడంతో రైతులు చేసేదేమీలేక వెనుదిరిగిపోయారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే గన్నీబ్యాగులు తెప్పించి ఇబ్బందులు తొలగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# పాలమూరు యూనివర్సిటీకి నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 3.** మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని పాలమూరు యూనివర్సిటీ కి నాణ్యమైన విద్యుత్ ను నిరంతరం అందిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. పాలమూరు యూనివర్సిటీ ఆవరణలో 286.54 లక్షల రూపాయలతో నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలమూరు యూనివర్సిటీ ప్రాంగణంలో , ఇక్కడ చుట్టుప్రక్కల ఎన్నో విద్యాసంస్థలు రానున్నాయని , పాలమూరు యూనివర్సిటీ తో పాటు నూతనంగా రాబోయే విద్యాసంస్థలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని, రానున్న 6 నుంచి 8 నెలల లోపు ఈ సబ్ స్టేషన్ అందుబాటులోకి రానుందని, ఈ సబ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు సైతం నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, ఎస్ఈ పివి రమేష్, డిఇ లక్ష్మణ్, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు ధర్మాపూర్ నర్సింహారెడ్డి, గోవింద్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఎన్.బాలయ్య, ప్రవీణ్ కుమార్, పులిజాల రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ పదర మండలం అధ్యక్షునిగా నీలం రవి ఎన్నిక

## – నీలం రవిని ఉమ్మడి అమ్రాబాద్ మండల నాయకులు సన్మానం



**నాగర్ కర్నూల్ మే 3 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని పదర మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పదర మండల నూతన అధ్యక్షుడిగా నీలం రవి ముదిరాజ్ ని రాష్ట్ర జిల్లా పార్టీ నియమించిన సందర్భంగా శనివారం వారికి భారతీయ జనతా పార్టీ నాయకులు కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఏబీవీపీ నాయకునిగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా అంచలంచలుగా ఎదుగుతూ మండల అధ్యక్షునిగా నియమించడం శుభ పరిణామం నమ్మిన సిద్ధాంతం కోసం దేశం కోసం ధర్మం కోసం అహర్నిశలు పార్టీ కోసం శ్రమిస్తున్న యువకిశోరం రాబోయే రోజుల్లో పదర మండలంలో ప్రతి బూతులో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసి ప్రజల కోసం ఉద్యమాలు చేసి ప్రజా పోరాటంలో పాల్గొనాలని వారు మాట్లాడినారు. అంతకుముందు నూతన పదరా మండలం అధ్యక్షునిగా ఎన్నికైన నేపథ్యంలో జిల్లా రాష్ట్ర నాయకులు నీలం రవిని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మాజీ మండల అధ్యక్షులు గోలిరాజు గారు బిజెపి నాయకులు గోడ్డటి రాము యాదవ్ పగిడి పాల అనిల్ జంపుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలి

## – జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల మే 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):**వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వడదెబ్బ బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ సూచించారు. మండుటెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండ ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వైద్యారోగ్య శాఖతో పాటు,ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని,తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ,తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని,ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం,తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని,చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు,కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు.ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా,పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తాగునీటి వసతి, వారికోసం నీడనిచ్చే టెంట్లు ఏర్పాటు చేసే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.అన్ని ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీ.హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే,తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# కతలప్ప మరణం తీరనిలోటు: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**నర్వ మే – 03 ప్రజా జ్యోతి :-** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పాతర్చెడు గ్రామ మాజీ సర్పంచ్ బోలు బండ కథలప్ప మరణం పాతర్ చెడు గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి తీరనిహలోటని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం బాధాకరం అన్నారు.కథలప్ప గ్రామ సర్పంచ్ గా ఉన్న సమయంలో ఎన్నో అభివృద్ధి పనులను చేసి ఆయన మంచి పేరును సంపాదించారన్నారు. సర్పంచుగా ఎన్నికైనప్పటినుండి పదవి ముగిసే వరకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు అహర్నిశలు శ్రమించిన బోలుబండ కథలప్ప ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఆయన మరణం కాంగ్రెస్ పార్టీ కి,గ్రామ ప్రజలకు తీరని లోటు అన్నారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరారు.అంతకుముందు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే వెంబడి మక్తల్ మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్,కృష్ణారెడ్డి,రవీందర్ రెడ్డి, రాయ్ కోడ్ ఆనంద్, శరనప్ప, శ్రీనివాస్ రెడ్డి, వివేకవర్ధన్ సంజీవరెడ్డి, అంజనేయ రెడ్డి, మహేష్ కుమార్, శ్రీనివాస్ చారి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం

## – ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి ఏప్రిల్ 3** రైతు సంక్షేమమే మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మన్యంకొండ గ్రామం లో నూతన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడం తో పాటు , లో ఓల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ ను నిరంతరం అందించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ యొక్క విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం , విద్యుత్ కోతలు, లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు మేలు జరుగుతుంది అని ఆయన తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని గత ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అండగా ఉండేందుకే ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసి 25 లక్షల రైతు కుటుంబాలను రుణ విముక్తి చేశామని ఆయన గుర్తు చేశారు. మన్యంకొండ దేవాలయ అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, దినదినాభివృద్ధి చెందుతున్న మన్యంకొండ దేవాలయ అభివృద్ధి చేయుటకు 130 కోట్ల రూపాయల తో నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తునే ఉందని , అందులో భాగంగా గృహ జ్యోతి ద్వారా ప్రతి పేదింటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లుతో పాటు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు.

# కుల గణన పై నరేంద్ర మోడీ నిర్ణయం చరిత్రత్మకం

## – బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ముద్దం యశ్వంత్ కుమార్



**నాగర్ కర్నూల్ మే 3 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** జనగణన తో పాటు కుల గణన చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణయం చరిత్రాత్మకమని బిజెపి తిమ్మాజీపేట మండల శాఖ అధ్యక్షుడు ముద్దం యశ్వంత్ కుమార్ (న్యాయవాది) అన్నారు. బిజెపి మండల శాఖ అధ్యక్షుడుగా రెండవసారి నియామించినందుకు రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి అదేవిధంగా మండల నాయకులకు శనివారం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ముద్దం యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తామని పార్టీ నియమ నిబంధనలను పాటిస్తూ, రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయడంతోపాటు రాబోయే ఎన్నికల్లో పార్టీ సూచించిన వారి గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని అమలు కోసం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల పక్షాన నిలబడి బిజెపి నాయకత్వాన్నీ బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. బిజెపి రాష్ట్ర నాయకత్వం నాపై నమ్మకం ఉంచి రెండవసారి మండల శాఖ అధ్యక్షుడిగా నియమించడం బిజెపి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### కొండనాగుల ప్రభుత్వ

# డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

## – ప్రిన్సిపల్ పరంగి రవి




**నాగర్ కర్నూల్ మే 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని కొండనగల గ్రామంలో శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ పరంగా రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ ఆన్లైన్ ద్వారా అడ్మిషన్లు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. కాగా డిగ్రీ కళాశాలలో 360 సీట్లు ఉన్నాయన్నారు బిఏ లో 180 సీట్లు బీకాంలో 60 బీఎస్సీ లైఫ్ సైన్స్ లో 60 బీఎస్సీ ఫిజికల్ సైన్స్ లో 60 సీట్లకు ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ బియం సంతోష్

### అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి



**గద్వాల మే 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):**ఈ నెల 4వ తేదీన(ఆదివారం)జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.దమధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు.జిల్లాలో 1029 మంది పరీక్షకు హాజరు కానున్నారని,ఈ మేరకు గద్వాల పట్టణంలోని మొత్తం 03 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాల,ప్రభుత్వ బాలికల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు.కాగా,అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున,నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్,తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో,మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు.అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను, అప్డేటెడ్ ఆధార్ కార్డును,లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్ ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు.పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు,డిజిటల్ చేతి గడియారాలు,బ్లూటూత్ లు ఆభరణాలు వంటివి అనుమతించబడవని అన్నారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని,పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని,పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.నీట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం 9100901606 నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చుని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు పార్టీ కార్యకర్తలలే



**పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు.. ప్రతి కార్యకర్తకు న్యాయం.. ఎమ్మెల్యే నాగరాజు.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 03, ప్రజాజ్యోతి :** ప్రజలలో ఉంటూ పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు కల్పిస్తామన్న ఎమ్మెల్యే నాగరాజు. ఏ రాజకీయ పార్టీకైనా సంస్థాగత నిర్మాణమే ముఖ్యమని, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకమైన విషయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. హనుమకొండ హంటర్ రోడ్డు లోని సి ఎస్ ఆర్ గార్డెన్స్ లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్నీ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ - వరద రాజేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు %ఇ% హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, వరంగల్ జిల్లా పిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ మహమ్మద్ అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, హనుమకొండ పిసిసి పరిశీలకులు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, మక్సుద్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని తెలిపారు. అలాగే పార్టీ బలంగా ఉంటేనే కార్యకర్తలు బలంగా ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. నాయకులైనా, కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూదని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో, కమిటీల ఏర్పాటులో పై స్థాయి నుండి కింది స్థాయికి రావడం సరైంది కాదని, గ్రామ స్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అప్పుడే సరైన నాయకత్వానికి అవకాశం లభిస్తుందని అన్నారు. సిఫార్సుల ద్వారా,నామినేటెడ్‌గా పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అరతను బట్టి పదవులు కేటాయించాలని తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొందించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజా మద్దతు బలంగా ఉందని, ఆ మద్దతును కాపాడుకోవాలంటే ప్రజల్లో విశ్వసం కలిగించే వ్యక్తులకు అవకాశాలు ఇవ్వాలని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, చుట్టపు చూపులా వచ్చిపోతే ప్రజలు నమ్మరని అన్నారు.

పిసిసి మార్గదర్శల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గంలో 100శాతం నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకే అవకాశాలు దక్కుతాయన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు పులి అనిల్ కుమార్, పీసీసీ సభ్యులు నమ్మిండ్ల శ్రీనివాస్, ఎఐసిసి యూత్ కాంగ్రెస్ నాయకురాలు తకెల్లపల్లి సాగరిక రావు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా మండల, డివిజన్, గ్రామ అధ్యక్షులు, సీనియర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పులుకుర్తిలో ధన్వంతరి సహిత హనుమాన్ మహాయజ్ఞం



- **6వ మహాయజ్ఞం కు ఏర్పాట్లు**
- **భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానం**
- **హాజరు కానున్న ప్రముఖులు**

**దామెర, మే 03 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామంలో నేడు 1,116 మంది దంపతులచే ధన్వంతరి సహిత హనుమాన్ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్టు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురుభవాని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు శ్రీ బాల మానస మహా విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురుభవాని తెలిపారు. శ్రీ గణపతి సహస్ర మోదక వాసవి కన్యకా పరమేశ్వరి మహాలక్ష్మి సహిత ధన్వంతరి సహిత హనుమాన్ 6వ మహాయజ్ఞం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పులుకుర్తి గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న "శ్రీ బాల మానస మహా విద్యాపీఠం - పులుకుర్తి" వారి ఆధ్వర్యంలో ఈ మహాయజ్ఞం నిర్వహిస్తున్నారు. 3వ తేదీ శనివారం ప్రాతః కాల మండప పూజలు అనంతరం లక్ష్మీనారాయణ సహిత కమలాత్మిక మహాలక్ష్మి హోమం నిర్వహించారు. ఆదివారం 1,116 మంది దంపతులచే మహాయజ్ఞం అనంతరం పూర్ణాహుతి ఆశీర్వచనం చేయనున్నారు. హోమం చేయాలనే సంకల్పం కలిగి ఉన్న సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ట్రస్ట్ సభ్యులు కోరారు. **హాజరు కానున్న ప్రముఖులు..**నేడు పులుకుర్తి లో ధన్వంతరి సహిత హనుమాన్ మహాయజ్ఞం వీక్షించడానికి ముఖ్య అతిథులుగా పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సత్యనారాయణ గౌడ్, డీఎస్పీ జూపల్లి శివరామయ్య, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ గార్లపాటి శ్రీనివాస్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ దొడ్డ మోహన్ రావు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వేమిశెట్టి కిషోర్, హనుమకొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తోట సురేష్, వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ హాజరు కానున్నట్లు శ్రీ బాల మానసా మహావిద్యా పీఠం స్వామీజి శిష్య బృందం మరియు పడకంటి జ్యోతి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షురాలు తెలిపారు.




# ఉపాధి హామీ కూలీలకు దిక్కు ఎవరు?




- తూతూ మంత్రంగా సౌకర్యాలు
- అందుబాటులో లేని ప్రథమ చికిత్స కిట్లు
- జాడ లేని సంబంధ అధికారులు పర్యవేక్షణ కరువు

**భీమదేవరపల్లి: మే 03 ప్రజాజ్యోతి :** ఉపాధి కూలీలకు తూతూ మంత్రంగా సౌకర్యాలు కల్పిస్తూ అందుబాటులో లేని ప్రథమ చికిత్స కిట్లు, త్రాగునీటి సౌకర్యం ఉండడం లేదని పలు గ్రామాల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోనీ ముస్తఫాపూర్ తదితర గ్రామాలలో ఉపాధి హామీ కూలీల కష్టం వర్ణనాతీతంగా మారింది. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. సుమారుగా ఒక గ్రామంలో ఒకరోజు 10 నుండి 20 గ్రూపులు పనిచేస్తున్న సమయంలో త్రాగునీరు ఒకటి రెండు క్యాన్లు తీసుకొచ్చి తూతూ మంత్రంగా సౌకర్యాలు చేస్తున్న వైనం చోటుచేసుకుంది. .కనీసం టెంట్లు కూడా అందుబాటులో ఉండడం లేదు. దాహం తీర్చుకు నేందుకు మంచి నీటి వసతి కూడా కల్పించకపోవడం పై ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనం. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు లో అక్రమాలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాంకేతికతను రూపొందించింది. అంతేకాక ఇటీవలే కూలీ రేట్లను కూడా ప్రభుత్వం పెంచింది. ఇంత వరకు బాగానే ఉన్నా, కూలీల బాగోగులపై పట్టించుకోకుండా పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో కూలీలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పని చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉదయం ఎనిమిది గంటలకే భానుడు భగభగమనడంతో కూలీలు తమ వెంట తెచ్చుకున్న లీటర్ వాటర్ సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.త్వరగా నీరసించి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్రతి పది మంది సభ్యుల గ్రూపునకు ఒక టెంటు, గడ్డ పారలు, పారలు, ఇతర సామాగ్రి అందించాల్సి ఉండగా ఇవేమీ కనిపించడం లేదు. కూలీలు పనికి సంబంధించిన పనిముట్లను కూలి సొంతంగా తెచ్చుకొని పనిచేస్తున్నట్లు వారు తెలిపారు.ప్రస్తుతం ఆ ఉపాధి కూలీలకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. ఉపాధి కూలీల వేతనాలు సుమారుగా మూడు నుంచి ఐదు వారాలు వేతనాలు అందలేదని వారు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు ఏర్పాట్లు చేసి అధికారుల పర్యవేక్షణలో ఉపాధి పనులు జరగాలని, సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని కోరుకుంటున్నారు.



# మోడల్ జూనియర్ కాలేజ్ అమీనాబాద్‌లో ఇంటర్ అడ్మిషన్లకు 5 నుంచి దరఖాస్తులు




**చెన్నారావుపేట మే03( ప్రజా జ్యోతి) :** చెన్నరావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేశారు ఈనెల 5 నుంచి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి సిహెచ్ జ్యోతి తెలిపారు దరఖాస్తులను ఈనెల ఐదు నుంచి 20వ తేదీ వరకు ఆన్లైన్లో స్వీకరించనున్నారు 22 నుంచి కళాశాల వారిగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ప్రకటిస్తారు ఈనెల 26వ తేదీన సెలక్షన్ లిస్ట్ ను ప్రకటించనున్నారు సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఈనెల 27 నుంచి 31 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు జూన్ 2 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులను ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఇంగ్లీష్ మీడియం లో ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఇసి, గ్రూపులో ప్రతి గ్రూపులో 40 మంది చొప్పున అడ్మిషన్స్ తీసుకోనున్నట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు గ్రామీణ ప్రాంతంలో అత్యాధునిక భవన సముదాయంతో ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందిస్తున్న మోడల్ జూనియర్ కళాశాల ఇప్పటివరకు చాలా అద్భుతమైన ఫలితాలను సాధిస్తూ వస్తూ ఉన్నది ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతంలోనే చెన్నారావుపేట మండలంలోని విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకోగలరు కార్పొరేట్ విద్యకు దీటు గా విద్యను అందిస్తున్న సంస్థ మోడల్ జూనియర్ కాలేజ్, అమీనాబాద్ మా కాలేజీలో అధునాతనమైన ల్యాబ్లు బొటని ల్యాబ్, జువాలజీ ల్యాబ్ ,ఫిజిక్స్ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్, లైబ్రరీ ,ఒకేషనల్ విద్య , మ్యాథమెటిక్స్ ల్యాబ్, లాంగ్వేజ్ క్లబ్,ఇలా ప్రైవేటుకు దీటుగా %ఉఓఆ% పానల్స్ తో కూడిన విద్యాబోధన కూడా కలదు,%జూజుఅ్పుజూఊ /శ్రీజూజూఊ% కోచింగ్ మెటీరియల్ /మంత్లీ టెస్టు ల నిర్వహణ కూడా కలదు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఒకసారి మీరు కళాశాలకు వచ్చి ఈ సౌకర్యాలను చూసి గతంలో సాధించినటువంటి ఫలితాలను చూసి అడ్మిషన్స్ తీసుకోగలరు ఇంకా ఏమైనా వివరాలు కావాలి అంటే ప్రిన్సిపల్ ని సంప్రదించగలరు.

# ఎర్రబెల్లి హయాంలో అభివృద్ధి శూన్యం

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్

**తొర్రూరు, మే 3 (ప్రజా జ్యోతి) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాయంలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు.

శనివారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ తో కలిసి సోమశేఖర్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పట్టణంలోని ఖమ్మం వరంగల్ హైవే రోడ్డుపై డివైడర్ ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపాలిటీ భవనం, జూనియర్ సివిల్ కోర్టు, బాలికల గురుకుల పాఠశాల భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రిగా ఉండి తొర్రూరు పట్టణంలో ఏ ఒక్క ప్రభుత్వ భవనాలను నిర్మించలేదని, అభివృద్ధి పనులకు కేవలం శంకుస్థాపనలు మాత్రమే చేసి వదిలేసారని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో నిధులు కేటాయించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.

ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,గుండాల నర్సయ్య, ధరావత్ సోమన్న,దొంగరి శంకర్,ఆలువాల సోమయ్య,ముద్దసాని సురేష్, బసనబోయిన రాజేష్, బసనబోయిన మహేష్,చిదిరాల రవి, ధరావత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి




**హసన్ పర్తి, మే-03(ప్రజాజ్యోతి) :** ఈ రోజు హసన్ పర్తి మండల కేంద్రం లో సిపియం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పుల్ల అశోక్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి గాద ప్రభాకర్ రెడ్డి హాజరైనారు. సమావేశం ప్రారంభంలో పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు,ఆటో డ్రైవర్లకు రూ. 12,000, గృహలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ. 2,500, కొత్త రేషన్ కార్డులు, జీరో కరెంటు బిల్లులు వంటి హామీలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా, మండలంలోని గ్రామాల్లో నెలరోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో అనేక ప్రజా సమస్యలు వెలుగులోకి వచ్చినట్టు తెలిపారు. ముఖ్యంగా హసన్ పర్తి టౌన్, నాగారం, మునిపెల్లి, జయగిరి, పెంబర్తి, ఎర్రగట్టుగుట్ట, భీమారం, మల్లారెడ్డి పల్లె గ్రామాల్లో ఉన్న సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, వేలు సుమన్,వేలు రజిత, జూకంటి పద్మ, నాంపల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి స్తంభాల ఆలయాన్ని పరిశీలించిన కుడా చైర్మన్ ఇనగాల




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 03, ప్రజా జ్యోతి :** వేసవి సెలవుల వల్ల ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకుల సంఖ్య బాగా పెరుగుతున్న దృష్ట్యా ఆలయ వెలుపల అభివృద్ధి కోసం, పరిసరాల పరిశీలనలో బాగంగా ఆలయం చుట్టు పక్కల మౌలిక సదుపాయాలు, పర్యాటకులకు భక్తులకు సులభంగా అందుబాటులో ఉండేలా కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి దృష్టి సారించారు. ఆలయం చుట్టుపక్కల ఉన్న స్థలం, దాని పరిసరాలు, ఇతర మౌలిక సదుపాయాలు, కుడా గార్డెన్ ఎలా ఉన్నాయో పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావులతో కలిసి పరిశీలించారు. ఆలయానికి వచ్చే ప్రజల కోసం నీరు, పార్కింగ్, మరుగు దొడ్లను, ఆలయం చుట్టూ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోవాలో పరిశీలించారు. పూర్వం కుడా నిధుల ద్వారా గుడి ప్రధాన ద్వారం నుంచి వరంగల్-హనుమకొండ ప్రధాన రహదారికి మధ్య ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని, ఆలయం ప్రధాన ద్వారం ఎదుట రూ.కోటి తో సుందరీకరణ చేసినట్లు వివరించారు. చుట్టు పక్కల స్థలాలను సేకరించి పార్కింగ్ కోసం, పర్యాటకుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరిసరాల పరిశీలన ఆధారంగా, అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని అందులో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకుల కోసం సులభమైన మార్గాలు, భద్రతా చర్యలు, ఆలయం చుట్టు పక్కల ప్రాంతం అందంగా, ఆకర్షణీయంగా కనిపించేలా చూడటం తదితర అంశాలపై దృష్టి సారించాలని అన్నారు.

# ఎక్సైజ్ దాడులు

## - 35 లీటర్ల గుడుంబా, ఒక బైక్ స్వాధీనం



**పరకాల, మే 03, ప్రజా జ్యోతి :** పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధి నడికూడ మండలంలో కౌకొండ గ్రామంలో శనివారం పరకాల ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి గుడుంబా తయారు చేస్తున్న సున్నపు రాజేందర్ ను అరెస్ట్ చేసి అతడి ఇంటివద్ద నుండి గుడుంబా తయారీకి నిల్వ ఉంచిన (800)లీటర్ల చక్కెర పానకంను ధ్వంసం చేసి (20) లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకున్నారు. దీనితో పాటు పరకాల శివారులో రూట్ వాచ్ నిర్వహించి రేగొండ మండలం రామన్నగూడెం నుండి పరకాలకు గుడుంబా రవాణా చేస్తున్న బైక్, (15) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు ఆజిమీరా శివపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ టీ తాతాజీ తెలిపారు. ఈ దాడులలో ఎస్సైలు సులోచన, జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, సమ్మయ్య, విజయ్ కుమార్, దిలీప్, సత్తయ్యలు పాల్గొన్నవారు.

# ఆకస్మిక తనిఖీలు చేసిన డీఎం హెచ్ ఓ అప్పయ్య.



**పరకాల, మే 03, ప్రజా జ్యోతి :** హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య పరకాల పి పిపి యూనిట్, ఎన్సిడి క్లినిక్, మేటర్నిటీ యూనిట్, సిహెచ్ లను శనివారం రోజు ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులైనటువంటి హైపర్ టెన్షన్ , డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఆస్పత్రులలో అందుతున్న సేవలను ఎన్సిడి రీ స్క్రీనింగ్ వివరాలను తెలుసు కున్నారు. అనంతరం పరకాల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్నటు వంటి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, వేసవికాలంలో హీట్ వేవ్ ,సన్స్ స్ట్రోక్, ఓఆర్ఎస్ నిల్వ ఎన్సిడి మందులు స్టాక్ ను పరిశీలించి వైద్య సిబ్బందిని విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. వీరితోపాటు ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇత్తదారు అహ్మద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరకాల వైద్యాధికారి డాక్టర్ దివ్య, పల్లె దవాఖాన వైద్యాధికారిని డాక్టర్ అపర్ణ, సిస్టర్లు నాగమణి,వెంకటలక్ష్మి, సునీత, సీనియర్ అసిస్టెంట్ ప్రశాంత్, హెల్త్ అసిస్టెంట్ విద్యాసాగర్, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల గొంతుకే పత్రికలు..- కామిడి సతీష్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 03, ప్రజా జ్యోతి :** ప్రతి సంవత్సరం మే 3 న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పత్రికా దినోత్సవం(వరల్డ్ ప్రెస్ డే) జరుపుకుంటారని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. పత్రిక స్వేచ్ఛ దినం సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలు కోల్పోయిన పాత్రికేయులకు ఈ రోజున నివాళిలు అర్పించడం జరుగుతుందని, వారు కొన్ని సమయాల్లో తమ ప్రాణాలు సైతం పోతాయని తెలిసి కూడా నిజాయితీతో వార్తలు రాస్తారు .అయితే చాలా మంది ప్రపంచంలోని వివిధ మూలల నుండి వార్తలను ప్రజల ముందుకి తీసుకురావడానికి కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. 2025 ప్రపంచ పత్రిక స్వేచ్ఛా దినోత్సవం యొక్క ఇతివృత్తం "ధైర్యవంతమైన కొత్త ప్రపంచంలో నివేదించడం - పత్రికా స్వేచ్ఛ మరియు మీడియాపై కృత్రిమ మేధస్సు ప్రభావం". ఈ థీమ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు జర్నలిజం, మీడియా కార్యకలాపాలు మరియు పత్రికా స్వేచ్ఛను ఎలా పునర్నిర్మిస్తున్నాయో హైలైట్ చేస్తుందని జర్నలిజం యొక్క భద్రత, స్వాతంత్ర్యానికి ముప్పు వరకు కృత్రిమ మేధ ద్వారా ఎదురయ్యే అవకాశాలు మరియు నష్టాలపై దృష్టి పెడుతుంది. కృత్రిమ మేధ వల్ల ఉపయోగం ఉన్నప్పటికీ, ఫేక్ న్యూస్ కూడా వీటి ద్వారా వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని అన్నారు. వివిధ సమస్యల పట్ల ప్రజల్లో చైతన్యం పెంచడానికి పత్రికలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా పత్రికలు కీలక పాత్ర పోషించాయని ఇప్పుడు ఆ పాత్రను పత్రికలతో పాటు సోషల్ మీడియా కూడా పోషిస్తుందని పత్రికా స్వేచ్ఛకు అనేక దేశాలలో ముప్పువచ్చిన తరుణంలో 1997లో ఈ అవార్డును ఏర్పాటు చేశారు. కరోనా కాలంలో పత్రిక రంగం బాగా దెబ్బతింది. ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే పత్రికలు స్వతంత్రంగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# హసన్ పర్తిలో కాలం చెల్లిన ఐస్ క్రీమ్‌ల విక్రయం

## - టాస్క్ ఫోర్స్ ఆకస్మిక దాడి



**హసన్ పర్తి, మే-03(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల కేంద్రంలో అను మార్కెటింగ్ ఐస్ క్రీమ్ డిస్ట్రిబ్యూటర్స్ పై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. అందులో కాలం చెల్లిన ఐస్ క్రీమ్ డబ్బాలు వెలుగు చూసాయి. వీటి విలువ సుమారుగా 50వేల రూపాయలు వరకు ఉంటుందని అంచనా. హసన్ పర్తి పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చండూరు మే 3 (ప్రజా జ్యోతి):
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ కస్తాల గ్రామానికి చెందిన గంటే కంపు భాగ్యమ్మ భర్త



దేవయ్య 27500 వేల రూపాయలు మరియు లేదండ యాదగిరి తండ్రి నారయ్య 13000 వేల రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వుదయగిరి శ్రీనివాస్ 13వ వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ

భువనగిరి,మే 3(ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణ సీనియర్, అడ్వొకేట్,మరియు ప్రముఖ సిపిఎం,నాయకుడు, వుదయగిరి శ్రీనివాస్,13వ వర్ధంతి సందర్భంగా బార్ అసోసి యేషన్,మరియ కుటుంబ సభ్యులు,సహచరులు ఆధ్వర్యంలో ఆయన చిత్ర,పటానికి పూల మాల వేసి ఘనంగానివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్బంగా బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ వెంకటయ్య మాట్లాడుతూ కీ,శే, వుదయగిరి శ్రీనివాస్ మరణం పార్టీ కి మరియు న్యాయవాదులకు తీరని లోటు అని అన్నారు. అదే విధంగా,ప్రముఖ




న్యాయవాది మాత్రమే కాకుండా,సిపిఐ(ఎం) సూత్రాలకు,అంకితమైన నాయకుడిగా పేరుగడించారని సమాజ న్యాయం కోసం మరియు పేదల,కార్మిక వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాగే ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆయన కుటుంబ సభ్యులు,వుదయగిరి జగదీష్ వుదయగిరి మధు మోహన్ వుదయగిరి,రాజశేఖర్,వుదయగిరి ఆకాశ్ రాజ్,తదితర కుటుంబ సభ్యులు పాల్గొని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చడం కోసం సొంత ఖర్చులతో పైపులకు మరమ్మతులు చేయించిన దాయం ఝాన్సీ రాజిరెడ్డి

తుంగతుర్తి, మే 3,(ప్రజా జ్యోతి):
తమ కాలనీలో మంచినీరు రావడంలేదని అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకురాలు దాయం ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి మరమ్మత్తులకు తన వంతు



ప్రయత్నం చేసింది. మండల పరిధిలోని వెంపటి ఎస్సీ కొత్త కాలనీలో గత కొన్ని నెలలుగా మంచినీళ్ల కోసం వేసిన పైప్ లైన్ శిథిలావస్థకు చేరుకొని మరమ్మతులకు నోచుకోక పోవడంతో మంచినీరు సప్లై కావడం లేదు. దీంతో ఈ విషయాన్ని పంచాయతీ మండల సంబంధిత అధికారులు,గ్రామ సెక్రెటరీ తో పాటు ఈ విషయాన్ని గ్రామంలో ఉన్న జిల్లా కాంగ్రెస్ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి వరకు తాత్కాలికంగా తన సొంత ఖర్చులతో కాలనీకి వెళ్లే పైప్ లైన్ తవ్వించి మరమ్మత్తులు చేయించారు. దీంతో కాలనీవాసులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## టీఎస్ఈఈయూ 327 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

మునుగోడు మే 03 : ( ప్రజా జ్యోతి ) న్యూస్
మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 327 యూనియన్ మునుగోడు సెక్షన్ లీడర్ పెరుమాల్ల నరసింహ ఆధ్వర్యంలో మేడే ఉ





త్సవాలు ఘనంగా నిర్వహించారు.విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఐఎన్టియుసి, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కాం ప్రెసిడెంట్ ఏం సురేష్ కుమార్ పాల్గొని యూనియన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు..విద్యుత్ కార్మికులు ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలు సాధన కోసం 327 యూనియన్ పని చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నల్గొండ డివిజన్ ప్రెసిడెంట్ కే సమ్మిరెడ్డి,సెక్రటరీ పాండు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరయ్య,సెక్షన్ లీడర్ పెరుమాళ్ళ నరసింహ, సిహెచ్ నాగయ్య స్వామి రెడ్డి ,వెంకటరమణ భిక్షమయ్య,ముత్యం, వరప్రసాద్ , మోహన్ రెడ్డి,అనిల్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు..

# వడ దెబ్బ బారిన పడకుండా ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మే 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):
వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో కోరారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలో ఎవరు వడదెబ్బకు గురికాకుండా వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయదగినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ తప్పని పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే టోపీ ధరించడం, తలకు తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు చేయవద్దని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో మంచి నీరు, మజ్జిగ, పళ్ళ రసాల వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, నీటిని ఎక్కువగా తీసుకోవాలని, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని భుజించాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించాలని చెప్పారు. త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వృద్దులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేడిమి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు. ఉపాధి హామీ కూలీలు ఉదయం వేళల్లోనే పనులు చేసేలా చూడాలని, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు,



తాగునీటిని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పి.హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.

## కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయండి

### ఎం సిపిఐ యూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న

తుంగతుర్తి, మే 3,(ప్రజా జ్యోతి):
శ్రీరామ్ సాగర్ రెండవ దశ సాధన ప్రదాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎం సిపిఐ యూ పోలిటి బ్యూరో బ్యూరో సభ్యులు ఎర్ర జెండా ముద్దుబిడ్డ మాజీ ఎంపీ కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ



వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని ఎం సి పి ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో సభకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం పత్రికా విలేకరుల సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ... తుంగతుర్తి మండలం కరిరాల కొత్తగూడెం గ్రామంలో ధనిక భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బి.యన్ రెడ్డి చిన్న వయసులో ఎర్రజెండా చేతబట్టి పేద ప్రజల కోసం పోరాటం చేశారని అన్నారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎంపీగా ప్రజలు గెలిపించుకున్నారని తెలిపారు.పార్లమెంట్ అసెంబ్లీలలో ప్రజల కోసం నిత్యం పోరాటాలు నిర్వహించి శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువను సాధించారని గుర్తు చేశారు.రామన్నపేట నుండి నడికుడి వరకు రైలు మార్గాన్ని సాధించిన గొప్ప పోరాట యోధుడు బి.యన్ రెడ్డి అని ఆ పోరాట వీరుడి స్మారకార్థం తుంగతుర్తి మండల కేంద్రంలో వర్ధంతి సందర్భంగా స్తూపావిష్కరణ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి, స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ తో పాటు మాజీ శాసనసభ్యులు, వామపక్ష పార్టీల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.ప్రజలు ప్రజాతంత్ర వాదులు భీమి రెడ్డి అభిమానులు, అనుచరులు,సహచరులు హాజరై స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి నలుగురి రమేష్, అర్వపల్లి మండల కార్యదర్శి వేముల పెద నర్సయ్య, పార్టీ నాయకులు సందుపట్ల పవన్, కళ్యాణ్, నరసయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

### డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు..

చందూరు, మే,03(ప్రజాజ్యోతి):
చందూరులో రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది



నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థలు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు తన కుటుంబ సభ్యులతో కలిసి 17వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ






కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కోడి ప్రీతి, కోడి శృతి, జెల్ల వివేక్, జెల్ల ధీరజ్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## సహృదయ అనాధ ఆశ్రమాన్ని సందర్శించిన న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జడ్జ్,మాధవి లత

భువనగిరి,మే 3(ప్రజాజ్యోతి):
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వి.మాధవిలత రాయిగిరిలోని సహృదయ వయో వృద్ధులఆశ్రమాన్ని



సందర్శించి,ఆశ్రమములో ఆశ్రయం,పొందుతున్నవారితో ముఖాముఖి జరిపి ఆశ్రమంలో వారికి,కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకొని నిర్వాహ కులకు తగిన సూచనలు చేసారు,కార్య క్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య వైద్యులు డా.ప్రీతి స్వరూప్ ఆశ్రయం పొందు తున్న వారిని పరిశీలించి,సత్వర వైద్య చికిత్స అవసరమని,దీనికై నిర్వాహకులు ప్రభుత్వ వైద్యశాల,ద్వారా చికిత్స అందేటట్లు చర్యలు తీసుకో వాలని తెలిపారు.చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్ న్యాయ సహాయం కావాల్సిన,వారు 15100 ద్వారా ఉచిత సలహా,న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, వృద్దులు పాల్గొన్నారు.

## మఠంపల్లి సబ్ మార్కెట్ ను వినియోగంలోకి తెస్తాం

### మార్కెట్ కమిటీ చైర్మెన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్

మఠంపల్లి, మే 3 ప్రజా జ్యోతి
సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి సమీపంలో ఉన్న వ్యవసాయసబ్ మార్కెట్ ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో వినియోగంలోకి తెచ్చి అభివృద్ధి చేస్తామని హుజుర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్ తెలిపారు.శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహా



స్వామివారిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో సబ్ మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గతపాలకుల నిర్లక్ష్యం వల్ల సబ్ మార్కెట్ యార్డ్ ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు.సిసి రోడ్ల నిర్మాణంతో పాటు పశువుల సంతను ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు.సబ్ మార్కెట్ లో కాంటాను పునర్నిర్మాణం చేయనున్నట్లు త్రాగునీటి సౌకర్యం,రైతులకు తర్భాల పట్టాలువంటివి ఏర్పాటు చేయనున్నట్లు ఇవి అన్ని కూడా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సబ్ మార్కెట్ యార్డ్ ను అన్ని హంగులతో రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆమె తెలిపారు.ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరుణ్ కుమార్ దేశముఖ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్.నాగుల మీరా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధురి కిషోర్ రెడ్డి,మార్కెట్ కమిటీ అధికారి నవీన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుల సాయం

భూదాన్ పోచంపల్లి, మే 03 (ప్రజాజ్యోతి):
మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన గరిసె ఆశిష్



కొద్దిరోజుల క్రితం యాక్సిడెంట్ జరిగి హైదరాబాద్ లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. శనివారం రోజున ఇంద్రియాల భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రామశాఖ కార్యకర్తల సహకారంతో ఆశిష్ వైద్య ఖర్చుల నిమిత్తం 45,000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందచేశారు. అందించిన వారిలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ మాజీ ఎంపీటీసిలు మొగిలిపాక యాదగిరి ఎడునోజు రాజనారాయణ ఎర్ర వెంకటేష్ దిరావత్ వెంకటేష్ నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి యాదగిరి గరిసె జంగయ్య సుర్వి బాల్ రాజు చెవ్వగొని బాలకిషన్ దిరావత్ మహేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మే 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):
నీట్ ప్రవేశ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



కోరారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం, అలాగే మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ సౌకర్యాలను, బందోబస్తు ఏర్పాట్లను తనిఖీ చేశారు. అనంతరం ఎంజి యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. కాగా నీట్ అండర్ గ్రాడ్యుయేట్ -2025 ప్రవేశ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, 7 కేంద్రాలు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఉన్నాయి. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 4 పరీక్ష కేంద్రాలు, ఎన్జీ కళాశాలలో ఒకటి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఒకటి, కేంద్రీయ విద్యాలయలో మరొక పరీక్ష కేంద్రాన్ని



ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం 2087 మంది అభ్యర్థులు నీట్ ప్రవేశ పరీక్షకు హాజరుకానున్నారు. ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను ఆమె తనిఖి చేయడమే కాక పరీక్ష కేంద్రాల సూపరింటిండెంట్లు,నోడల్ అధికారి, సంబంధిత శాఖల అధికారులకు మరోసారి ఆదేశాలు జారీ చేశారు. పరీక్షరాసే అభ్యర్థులు ఉదయం 11 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆమె కోరారు. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్ష కేంద్రం ప్రధాన గేట్లను మూసివేయడం జరుగుతుందని పునరుద్ఘాటించారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు.
పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు అన్నింటిని మరోసారి పరిశీలించుకోవాలని ముఖ్యంగా తాగు నీరు, విద్యుత్, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు, తదితర అన్నింటిని పునః పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ చంద్ర పవర్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, నీట్ నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## రంగచారి నగర్‌లో ఈ ఆర్ పౌండెషన్ చెర్మన్ ఈ రావత్రి రాజశేఖర్ ఆర్థిక సహాయం





నిజామాబాదు ప్రజాజ్యోతి న్యూస్ ఆర్మూర్ మున్సిపాలిటీ 18 వార్డు రంగాచారి నగర్ లో శ్రీమతి ఇంతియాజ్ బీ గారి మనుమరాలు తల్లిని కోల్పోయి ఆర్థికంగా ధీన స్థితిలో ఉన్న అమ్మాయి పెళ్ళికి ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ,చార్టెడ్ అకౌంటెంట్ ఈరావత్రి రాజశేఖర్ గారు ఫౌండేషన్ తరపున 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ,అలాగే 29 వార్డు కమలానెహ్రూ కాలనీలో తల్లితండ్రులను కోల్పోయి తాను కష్టపడి పనిచేస్తూ తన చెల్లెల్ని సాధుకుంటూ రెక్కాడితే గాని డొక్కాడని ని రు పేద షేక్ రాయిస్ 21కు ఫౌండేషన్ తరపున 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు ,ఈ కార్యక్రమం సందానా కర్త ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎస్ కె బబ్లూ ,సయ్యద్ యూసఫ్ ,షేక్ పాషా ,షేక్ అఖిల్ పాషా , అర్గుల్ సురేష్ ,సడక్ ప్రమోద్ ,రాంప్రసాద్ ,కొండి రామచందర్ ,ఈరావత్రి సురేందర్ , శ్రీకాంత్ గౌడ్ ,కిషన్ ఇంజనీరింగ్ కంపెనీ యజమాని ఇస్తాక్ అహ్మద్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎంర్ఫ్ ఛేక్కూ అందజేత



ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్ గ్రామ వాస్తవ్యులు రాజుల భాగ్యలక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో సర్జరీ చేయించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారికి విన్నవించడంతో వారి ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంర్ఫ్ ద్వారా 42,500/- రూపాయలు రాజుల భాగ్యలక్ష్మి గారి కుటుంబానికి అందజేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. సీఎంర్ఫ్ చెక్ ఇప్పించిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన కమిషనర్ గోపు గంగాధర్



బాల్కొండ ఆర్ సి మే 3 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ మున్సిపాలిటీలో పట్టణంలో రోజువారీగా జరిగే శానిటేషన్ పనులను శనివారం కమిషనర్ పరిశీలించారు. పట్టణంలో వివిధ వేరియాల్లో చెత్త సేకరిస్తున్న ట్రాక్టర్ ని పరిశీలించి డ్రైవర్లకు తగు సూచనలు చేశారు. పొడి చెత్తను తప్పనిసరిగా %ణ=జ% సెంటర్ కు తరలించాలని డ్రైవర్లను ఆదేశించారు పట్టణంలో మెయిన్ రోడ్ల వెంబడి ఎక్కడ చెత్త ఉండకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవికాలం దృష్ట్యా పనులు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శానిటేషన్ వర్కర్లకు సూచించారు. తప్పనిసరిగా ఓ ఆర్ ఎస్ పాకెట్లను వారి వెంట ఉంచుకోవాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు కలిపిన మంచినీళ్లనే తీసుకోవాలని అన్నారు. వారి వెంట మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ఉన్నారు

## కల్యాణ లక్ష్మీ చెక్కు పంపిణీ

ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 03 బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామానికి చెందిన సందుల లత కు కల్యాణ లక్ష్మి చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పుల్సింగ్ ,కాంగ్రెస్ నాయకులు బోయిని శంకర్, గోండ్ల శ్రీనివాస్, పసుపుల రమేష్, కుమ్మరి గంగారాం, సందీప్ పటేల్, కనిగిరి కాశీరాం, కొరిమె రఘు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 03 కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలానికి చెందిన మొత్తం 22 కల్యాణ లక్ష్మి,శ్యాదీముబారక్ చెక్కులను బీర్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా పేదవారికి అండగా ఉంటుందని తెలియజేశారు.



## భూ భారతి చట్టం ప్రకారం భూ సర్వే చేసి పూర్తి వివరాలను సేకరించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 3. శనివారం లింగంపేట్ మండలం కన్నాపూర్ గ్రామంలో భూ భారతి సర్వే టీమ్ లు క్షేత్ర పర్యటన చేసి సర్వే నెంబర్ 240 లో ఉన్న భూ వివరాలు, పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న వాటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం ప్రకారం సాగు చేస్తున్న భూముల వివరాలు, ఎన్ని సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారు, సర్వే నెంబర్, భూ విస్తీర్ణం, సాగు చేస్తున్న రైతుల సంఖ్య, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతమా లేక పట్టా భూమా అనే వివరాలు అటవీ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేయాలని సూచించారు. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న భూ వివరాలను సంబంధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. చట్టం ప్రకారం భూముల వివరాలు సేకరించి ఎలాంటి సమస్యలకు తావులేనట్లయితే పట్టా లకు సిఫారసు చేయాలని సూచించారు. అనంతరం పరిమళ గ్రామంలోని రైతువేదిక లో డెస్క్ వర్క్ చేస్తున్న రికార్డ్స్ లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు నూతల శ్రీనివాస్ రెడ్డి వేల్పూర్ మార్కెట్ కమిటీ ఆవరణలో ఐకెపి సెంటర్ విజిట్ చేయడం జరిగింది



నిజామాబాదు జిల్లా ప్రజాజ్యోతి న్యూస్ భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు నూతల శ్రీనివాస్ రెడ్డి గారు.వేల్పూర్ మార్కెట్ కమిటీ ఆవరణలో ఐకెపి సెంటర్ విజిట్ చేయడం జరిగింది ఇక్కడ గత కొన్ని రోజుల నుంచి రైతులు వడ్లు తెచ్చి ఆరబోసి మ్యాచరు వచ్చి కుప్పల్ చేసుకోవడం జరిగింది కానీ ఈ యొక్క సెంటర్కు ఐకెపి సెంటర్ ఇవ్వడం జరిగింది వీరు గత రెండు మూడు రోజుల నుంచి తూకాలు వేస్తా ఉన్నారు ఇక్కడ హమాలీ ముగ్గురు మందితోనే తూకాలు వేస్తున్నారు అని రైతులు తమ యొక్క ఆవేదనని చెప్పడం జరిగింది ఎందుకంటే ఇక్కడ సుమారు 68 రైతుల సీరియల్ లిస్టులు ఉంటే ఇప్పటికీ నలుగురి ఐదుగురి రైతులై తూకాలు వేయడం జరిగిందని ఐకెపి సెంటర్ వారు చెప్పడం జరిగింది ఇక్కడనే కాకుండా జిల్లావ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి జిల్లాలో 15 నుంచి 20 రోజులు గడుస్తున్నా ఇంకా తూకాలు వేస్తాలేరని రైతులు తమ ఆవేదనని వే లబిస్తూ మరియు.ఒకపక్క మొన్నటి చిన్న వర్షానికి అడుగులు తడిచి ధాన్యం నల్లబడ్డది మరికొన్ని రోజులు వాతావరణం వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ చెప్తా ఉన్న ఇప్పటివరకు కొనుగో లు సెంటర్ వరకు ఐకెపి పిడి గారు గాని మరియు మిగతా అధికారులు ఎవరూ కూడా క్షేత్రస్థాయి కి వొచ్చి పరిశీలించకపోవడం శోచనీయమని శ్రీనివాస్ రెడ్డి ఖండించారు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంత్రి వెనువెంటనే తూకాలు వేస్తున్నామని వేసిన వెంటనే రైస్ మిల్లర్స్ పంపిస్తున్నామని చెప్తా ఉన్నారు తప్ప ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో ఈ పరిస్థితి నడుస్తా లేదని నూతల శ్రీనివాస్ రెడ్డి జిల్లా జైంట్ కలెక్టర్ గారితో %ఎ౨% సివిల్ సప్లై గారితో డిసీఓ గారితో మాట్లాడడం జరిగింది అయ్యా మీరు కి ఈపాటికి రైతాంగం పట్ల శ్రద్ధచూపి జిల్లాలో హమాలీ కొరత లేకుండా అట్లాగే లారీల కొరత లేకుండా చూడాలని అధికారులని కోరడం జరిగింది ఇప్పటికైనా ఈ రాష్ట్ర యంత్రాంగం ఈ జిల్లాలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులైన ఏమాత్రం రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెనువెంటనే రైతులకు మ్యాచరు వచ్చినా వడ్లని వెంటనే తూకాలు వేసి రైస్ మిల్లర్స్ కు పంపించే విధంగా చూడాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం లేకుంటే భారతీయ జనతా కిసాన్ మోర్చా రైతాంగం తో వెంట ఉంటూ వెంట వెంటనే తూకాలు వేసేంతవరకు. ఈ ప్రభుత్వాన్ని కానీ ఈ జిల్లా యంత్రాంగాన్ని కానీ నిద్ర పోనివ్వమని ఈ యొక్క ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. అట్లాగే ప్రతి.కొనుగోలు సెంటర్లో రైతులకు తాటిపత్రిలు అందుబాటులో ఉంచాలని రైతులకు తూకం పట్టికలు కూడా ఇవ్వాలని కూడా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

## పంట కొంటారా? కొనరా?

- నెల రోజులుగా రైతుల ఎదురు చూపులు
- రోడ్లపై ఎక్కడ చూసినా ధాన్యం రాసులే
- ఎండలకు ఎండు తున్నయి, వానలకు తడుస్తున్నయి
- బిఅన్నదాతల ఆరుగాలం శ్రమ ఆవిరవుతోంది
- అయినా పట్టించుకొని అధికార యంత్రాంగం
- పంటల కొనుగోలుపై సర్కార్ మాటలు నీటిమూటలు
- గిట్టుబాటు ధరకు పంటంతా కొనకపోతే రైతులది ఆందోళన బాటే
- అన్నదాతల ఆగ్రహాన్ని సర్కార్ చవి చూడకతప్పదు
- బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి



నిజామాబాదు ప్రజాజ్యోతి న్యూస్రైతులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పండించిన పంటలను కొంటారో? కొనరో? సూటిగా చెప్పాలని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ పంటను అమ్మడానికి రైతులు నెల రోజులుగా కళ్లు కాయలుకాసేలా ఎదురు చూస్తున్నా ఈ ఇందిరమ్మ రాజ్యానికి ఇసుమంత కనికరం కూడా లేదని ఆయన శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు.రోడ్లపై ఎక్కడ చూసినా ధాన్యం రాసులే కనిపిస్తున్నాయని, ఏ రైతును కదిపినా కన్నీటి కథలే వినిపిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం రోడ్లపై, కల్లాల్లో మండుతున్న ఎండలకు ఎండుతూ తూకం తగ్గుతోందని, అకాల వానలకు తడిచి ముద్దవుతోందని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి అన్నదాతల ఆరుగాలం శ్రమ ఆవిరవుతోందని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్, ఆలూర్, నందిపేట్ ఆర్మూర్ రూరల్ తదితర మండలాల్లో రైతులు పెద్ద ఎత్తున వరి పంట పండించారని ఆయన తెలిపారు. అయితే ధాన్యం కొనేదిక్కులేక రైతుల దైన్యం వర్ణనాతీతమని ఆయన చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. అటు ఐకేపీలు, ఇటు సొసైటీలు ఎవరికి వారుగా కేంద్రాలు తెరిచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెబుతున్నప్పటికీ కల్లాలపై ధాన్యం రాశులు మాత్రం కదలడం లేదని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ధాన్యం కొనేందుకు అనేక కొర్రీలు పెడుతున్నారని, రైతులను అవమానిస్తున్నారని, ధాన్యం అమ్ముడుపోక రైతులు నానా అవస్థలు పడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న దయనీయ పరిస్థితి చూస్తుంటే పంటల కొనుగోలుపై సర్కార్ మాటలు నీటిమూటలేనని విధితమవుతోందని జీవన్ రెడ్డి విమర్శించారు. చివరి గింజ వరకూ కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అదే అరిగిపోయిన రికార్డును పదేపదే వినిపిస్తున్నా ఎక్కడా కొంటున్న దాఖలాలు లేవని, గన్నీ బ్యాగులు, కాంటాలు, లారీలు కనిపించడం లేదని ఆయన తెలిపారు. ఇకనైనా గిట్టుబాటు ధరకు పంటంతా కొనకపోతే రైతాంగం ఆందోళన బాట పట్టక తప్పదని ఆయన స్పష్టం చేశారు. అన్నదాతల ఆగ్రహాన్ని సర్కార్ చవి చూడకతప్పదని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి వారి ఆధ్వర్యంలోఉచిత పశువైద్య శిబిరం





మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 4. శనివారం లచ్చాపేట్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామంలో పశువైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధించిన మందులను పంపిణీ చేయడం జరిగింది. వేసవికాలంలో పశు వులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు పశువుల ఆహార విధానాల గురించి పశువైద్యులచే గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజా గౌడ్, వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి, సొసైటీ చైర్మన్ ఫుల్చాంద్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మక్బూల్, నారాగౌడ్, రాజలింగం, సుదర్శన్ రావు, గోగు జ్యోతిరెడ్డి, వి డి సి చైర్మన్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకంటి శ్రీనివాస్ రెడ్డి, పశువైద్యులు, గోపాలమిత్ర సభ్యులు మరియు మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది దర్శింగ్, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గజ్యానాయక్ తండాల్లో చలి వేంద్రం ప్రారంభం



మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 3. అమృత పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం మాచరెడ్డి మండల కేంద్రం గజ్యానాయక్ తండా గ్రామంలో మాజీ సర్పంచ్ భూక్యా హాంజినాయక్ చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎండాకాలం దృశ్య అమృత పిల్లల హాస్పిటల్ వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భూక్యా భాస్కర్, రమేష్ గౌడ్,శంకర్ నాయక్ తదితరులున్నారు.

## రక్తదాన శిబిరానికి యువత కదిలి రావాలి

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 3. బీబీపేట్ మండల కేంద్రంలోని వాసవి క్లబ్ లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నేడు ఉదయం 09 గంటలకు కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఆఫ్ ఫెడరేషన్, వాసవి క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా రావడం జరుగుతుందని వారి 53 వ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తున్న రక్తదాతలకు ప్రశంస పత్రాలను,స్టీల్ వాటర్ బాటిల్లను అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఉన్న రక్తదాతలు పెద్ద సంఖ్యలో విచ్చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,వాసవి క్లబ్ అధ్యక్షులు నాగభూషణం, కోశాధికారి రెడ్డిశెట్టి నాగభూషణం, మాజీ డిప్యూటీ గవర్నర్ దుద్దెల విశ్వప్రసాద్,అంతర్జాతీయ వాసవి కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్ బచ్చు రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.

## రోగ నిరోధక వ్యవస్థ బలోపేతానికి టీకాలు



కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 3 కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ ప్రక్రియను శనివారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.వి.రావు సందర్శించారు. టీకాల ప్రక్రియ నమోదు రిజిస్టర్లను పరిశీలించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోగ నిరోధక వ్యవస్థ బలోపేతానికి టీకాలు ఎంతో ఉపయోగపడతాయని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఎటువంటి వ్యాధులు దరిచేరకుండా టీకాలు కాపాడతాయని అన్నారు.

## శాలువాలతో సత్కరించిన 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.అజ్మత్ ఆలీ

సిద్దిపేట మే 3(ప్రజాజ్యోతి):
సిద్దిపేట పట్టణంలో ఖురేషి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా ఖురేషి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన సోహెల్ ఖురేషి ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్ కు






సన్మానించిన 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మత్ హాలీ .ఈ కార్యక్రమంలో షాహిద్ ,మధు కాంగ్రెస్ నాయకులు అయాన్, జావిద్ ,జుబేర్, మ్యూకీం , ఫయాన్ తదితరు పాల్గొన్నారు.

## కోహెడ మండల 10వ తరగతి టాపర్ ప్రదీప్ ను సన్మానించిన యాదవ్ నాయకులు

కోహెడ, మే 03 (ప్రజా జ్యోతి):
కోహెడ మండలంలోని కూరేళ్ల గ్రామానికి చెందిన విద్యార్థి ఇట్టవేణి ప్రదీప్ యాదవ్



పదవ తరగతి పరీక్షల్లో 553 మార్కులు సాధించి మండలస్థాయిలో మొదటి ర్యాంకును సాధించాడు. కోహెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న ప్రదీప్, తన శ్రమతో ఈ స్థాయికి చేరుకున్నాడు.తన విజయాన్ని పురస్కరించుకొని, కోహెడ మండల యాదవ సంఘం తరఫున సంఘ అధ్యక్షుడు పలుమారు సంతోష్ యాదవ్, ఉపాధ్యక్షుడు అమ్ముల ఉపేందర్ యాదవ్, సభ్యులు లెంకల సంపత్ యాదవ్, ఇట్టవేణి ఓంకార్ యాదవ్, ఇట్టవేణి రాజు తదితరులు ప్రదీప్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రదీప్ భవిష్యత్తులో ఉన్నత చదువులు కొనసాగించి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం అని అన్నారు.విద్యార్థి విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ ఆలయం వద్ద దళిత యువకుడిని గుడ్డలూడదిసి,పరిగెత్తించి కొట్టిన వారిపై చర్యతిసుకోవాలి

### ఎస్సి,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వేంకటయ్య కు డిబిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేత

రాయపోల్ మే 3 ప్రజా జ్యోతి
దళిత యువకుడు అజయ్ ను ఆర్ ఎస్ ఎస్,బిజెపి,భజరంగ్ దళ్ నాయకులు చట్టాన్ని చేతుల్లోకి తిసుకొని గుడ్డలూడదిసి,విపరితంగా కొట్టిన వారిపై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని శనివారం నాడు వేచరేణి బుడగ జంగాల కాలణికి ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మెన్



బక్కి వేంకటయ్య గారికి దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్,రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు వినతిపత్రం ద్వారా బాద్యుల పై చర్యతిసుకొవాలని కొరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేచరేణి గ్రామంలో బుడగ జంగాల ఊపిరి అజయ్ మతిస్థిమితం లేని వ్యక్తి హన్ మాన్ గుడి వద్ద అసభ్యకరంగా వ్యవహరించుడు అనే దానిపై ఆర్ ఎస్ ఎస్,బిజెపి,భజరంగ్ ధళ్ నాయకులు చట్టాన్ని చేతుల్లోకి తిసుకొని ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిపై ఎస్సి,ఎస్టి యాక్ట్ ప్రకారం చర్యతిసుకొని కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఎవరు ఎ తప్పుచేసిన చట్ట ప్రకారంగా చర్యతిసుకొవాలి.కాని కులం,మతం అదారంగా విచక్షణ కొల్పొయు ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్య తిసుకొవాలని డిమాండ్ చేశారు. వేచరేణి గ్రామాలోకి బుడగ జంగాల కాలనీకి జిల్లా ఉన్నత అధికారులు సందర్శించాలని కొరారు.

## పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడిగా శ్రావణ్ కుమార్

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:
పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడిగా బ%శీ%డల శ్రావణ్ కుమార్ నియామకమయ్యారు.. ఈ సందర్భంగా శనివారం పేట బిజెపి కార్యాలయంలో నూతన అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పెద్ద శంకరంపేట మండలంలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.. తనపై నమ్మకం ఉంచి తనను పేట మండల బిజెపి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి. మెదక్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్. పేట మండల మాజీ బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు శ్రవణ్ కుమార్ అన్నారు.



## స్థానికంగా ఉండని వారికి అధ్యక్ష పదవి, ఇది ఎక్కడి న్యాయం.

### అధిష్టానం న్యాయం చేయాలి

అల్లాదుర్గం మే 03 (ప్రజాజ్యోతి)
అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండలం బిజెపి అధ్యక్ష పదవి స్థానికంగా ఉండని, నిన్న మొన్న వచ్చిన కొత్తవారికి అధ్యక్ష పదవి ఎలా ఎంపిక చేస్తారని మండల బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అవిశ్వాసం వ్యక్తం చేశారు. లేకుండా చేస్తున్నారని, అనుభవం లేని వ్యక్తికి బాధ్యతలు ఇవ్వడం వల్ల పార్టీ నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నియామకంపై జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులు చొరవ చూపి అందరికీ ఆమోదయోగ్యం కలిగిన, నాయకున్ని ఎంపిక చేయాలని కార్యకర్తల అభిప్రాయాలు పరిగణలోకి



శనివారం బిజెపి కార్యకర్తలు, సీనియర్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏకపక్షంగా ఎక్కడో కూర్చుని కార్యకర్తల అభిప్రాయాలు, సీనియర్ నాయకుల సూచనలు తీసుకోకుండా బిజెపి అధ్యక్ష, పదవి ఎలా ఎంపిక చేస్తారని, ఎవరికి పరిచయం లేని వ్యక్తి, పార్టీలో కొత్తగా చేరిన వ్యక్తిని ఎంపిక చేసి, బూత్ స్థాయి, పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా ఆవర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలను అధిష్టానం మరవడం అన్యాయం అన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలు కలిగిన పార్టీ అయినప్పటికీ, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని అంతర్గత ప్రజాస్వామ్యం తీసుకోవాలని లేనిపక్షంలో పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు పార్టీకి దూరమయ్యేలా ఉన్నారని, పార్టీకి నష్టం కలగకుండా మండల అధ్యక్షుని విషయంలో పునరాలోచించాలని మండల సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్, మందాపూర్ కృష్ణ, బిజెపి బూత్అధ్యక్షులు శంకర్, నరేందర్, శ్రీకాంత్, గణపతి నాయక్, రజనీకాంత్, శ్రీకాంత్, జైపాల్, మల్లికార్జున్, మారుతి, మహేష్ తదితరులు ఉన్నారు.

## రైతులకు బయోచార్ మరియు హెచ్ డి పి ఎస్ పత్తి సాగుపై శిక్షణ

### కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్

జహీరాబాద్, మే 03( ప్రజా జ్యోతి న్యూస్ ):
ఝారసంఘం రైతు వేదికలో ఆరణ్య అగ్రికల్చరల్ ఆల్టర్నేటివ్ ద్వారా నిర్వహించ బడిన రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. నూతన పద్ధతిలో వ్యవసాయం గురించి తేడాలను రైతులకు వివరించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి వెంకటేశం మాట్లాడుతూ గత ఏడాది అధిక సాంద్రత




ఈ కార్యక్రమం స్థిరమైన వ్యవసాయ పద్ధతులు మరియు పత్తి సాగులో తాజా మార్పులపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా అరణ్య సీఈఓ శ్రీమతి పద్మ కోప్పుల మాట్లాడుతూ, వ్యవసాయ వ్యర్థాలతో తయారయ్యే కార్బన్ అధికంగా ఉండే బయోచార్ ప్రయోజనాలను వివరించారు. "బియోచార్ మట్టిలో పోషకాలు మరియు నీటిని నిలిపే సామర్థ్యాన్ని పెంచుతుంది, సూక్ష్మజీవుల కార్యకలాపాలను మెరుగు పరుస్తుంది, రసాయన ఎరువుల అవసరాన్ని తగ్గిస్తుంది," అని ఆమె చెప్పారు. "ఇది మట్టిలో కార్బన్ను వందల సంవత్సరాలపాటు నిలుపు తుంది. ఇది వాతావరణానికి మేలు చేసే పరిష్కారం." రైతులు బయోచార్తో కంపోస్టింగ్ ప్రారంభించాలని ఆమె సూచించారు. "మీ మట్టి, మొక్కలు మరియు భూమి మిమ్మల్ని ధన్యవాదాలు చెబుతాయి," అని ఆమె అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి (డి ఏ ఓ) కె.శివప్రసాద్ హెచ్ డి పి ఎస్ పత్తి సాగు పై వివరాలు పూర్తి వివరాలు తెలియచేశారు. "ఎకరాకు ఎక్కువ విత్తనాలు వేసి, తక్కువ దూరంతో సాగు చేస్తే దిగుబడి బాగా పెరుగుతుంది," అని అన్నారు. దేశంలో పెరుగుతున్న పత్తి డిమాండ్ను తీర్చడానికి, తక్కువ దిగుబడిని అధిగమించడానికి హెచ్ డి పి ఎస్ సరైన మార్గం అని పేర్కొన్నారు. సహాయ సంచాలకులు బిక్షపతి మాట్లాడుతూ పాత పద్ధతి వ్యవసాయం పద్ధతిలో పత్తి సాగు గురించి గత ఏడాది వచ్చిన సమస్యల గురించి వాటికి ఏ విధంగా అధిగమించాలని రైతులకు సూచించడం జరిగింది. అలాగే ఫార్మర్ రిజిస్ట్రీ సోమవారం నుండి చేయడం జరుగుతుంది అని తెల్పడం జరిగింది. రైతులకు ఉచితంగా బయోచార్ను అందిస్తూ, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కంపెనీ పనిచేస్తోందని తెలిపారు. నూజివీడు సీడ్స్ ప్రతినిధి మాట్లాడుతూ, హెచ్ డి పి ఎస్ పత్తి సాగు రైతుల్లో మంచి ఆదరణ పొందుతోందన్నారు. ఈ పద్ధతిలో సంప్రదాయ సాగుతో పోల్చితే ఎకరాకు 3 నుండి 5 క్వింటాళ్ల ఎక్కువ పత్తి దిగుతుంది. ఈ సీజన్లోనే 59 జిల్లాల్లో 35,000 ఎకరాల్లో హెచ్ డి పి ఎస్ పత్తి నమోదు చేయడం దీనికి నిదర్శనం అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం గ్రామీణ భారతదేశంలో వ్యవసాయ దిగుబడులు మరియు పర్యావరణ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే స్థిరమైన సాగు పద్ధతులను ప్రోత్సహించేందుకు కీలకమైన అడుగు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి మరియు మండల వ్యవసాయ అధికారి వెంకటేశం ఆరణ్య ఎన్జీవో సీఈవో పద్మ నూజివీడు సీడ్స్ నరసింహారెడ్డి, ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## వైభవోపేతంగా ప్రతిష్ట మహోత్సవాలు

### భక్తి శ్రద్ధలతో హోమాదికాలు
### వీర బ్రహ్మేంద్రుడి సన్నిధిలో ఘనమైన పూజలు
### పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ

ప్రజా జ్యోతి రేగోడ్:
భక్తులతో రేగోఢ్ లో సందడి మండల కేంద్రమైన రేగోఢ్ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ పరిసరాలు గోవింద నామ స్మరణతో మారు మోగాయి..విగ్రహ ప్రతిష్టలను పురస్కరించుకుని శనివారం చేపట్టిన కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు



హాజరయ్యారు. వేద మంత్రాల ఉచ్చరణల మధ్య ధ్వజ స్తంభాలు,విగ్రహాల ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుండి హోమాదికాలు, ప్రత్యేక పూజల నిర్వహణతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామ ఆడ పడుచులు,భక్తుల రాకతో రేగోడ్ లో భక్త జన సందడి నెలకొంది. ముందుగా యంత్ర ప్రతిష్టల అనంతరం వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శరబాక లింగమయ్య విగ్రహ ప్రతిష్ట నిర్వహించి శివ లింగ, సుబ్రహ్మణ్యేశ్వర, కాల భైరవ, దత్తాత్రేయ, ఈశ్వరి మాత, జగద్గురు ఆది శంకరాచార్య, దక్షిణామూర్తి మూర్తులను నెలకొల్పారు. భక్తులకు తీర్థ,ప్రసాద వితరణ చేపట్టిన అనంతరం పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు దేవతా మూర్తులను దర్శించుకుని ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు.ఆదివారం నుండి జరుగనున్న ఆరాధనా ఉత్సవాల్లో భాగంగా అన్ని ఏర్పాట్లు చేపట్టి జాతర నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ పూజారి శివ కుమార్ చారి, ఆలయ కమిటీ అధ్యక్షులు పూర్ణచందర్ ఆలయ నిర్వహకులు నిర్వాహకులు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా పిసిసి మెంబర్ మున్నూరు కిషన్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబరావ్ మండల కో ఆప్షన్ నెంబర్ చోటు మియా,వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేటి శ్రీధర్ గుప్తా, పోలీస్ కృష్ణ, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు అంజిబాబు, కల్లేటి రాధా కిషన్ గుప్తా, యువ నాయకులు చక్రపాణి, లక్ష్మణ్ ,దత్తు, సతీష్,



రమేష్, ఆలయ కమిటీ సభ్యులుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## తిరుమలాపూర్ లో కన్నుల పండుగ పెద్దమ్మ పెద్దిరాజు కళ్యాణ మహోత్సవం

రాయపోల్ మే 3 ప్రజా జ్యోతి
దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా శనివారం పెద్దమ్మ- పెద్దిరాజు కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామదేవతలకు పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని



గ్రామదేవతలకు పూజలు నిర్వహించి, పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని, ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామస్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని గ్రామం సుభిక్షంగా ఉండాలని, సమయానికి వర్షాలు కురిసి పండిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామదేవతలని వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శస్తుల్లా రాజేశ్వర్ శర్మ , ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శివంది లక్మి నారాయణ లలిత దంపతులు, ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి, కార్యదర్శి గడ్డం లక్ష్మీ నారాయణ, కోశాధికారి కొండెయ్యాళ్ల భిక్షపతి, డైరెక్టర్ లు కొండెయ్యాళ్ల వజ్రమ్మ, గడ్డం స్వామి, గడ్డమీది కుమార్, గడ్డమీదు స్వామీ, చుట్టాకుల శ్రీను, తిరుమలా పూర్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన

అల్లాదుర్గం మే 03 (ప్రజాజ్యోతి):
అల్లాదుర్గం.. ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా శనివారం జిల్లా ఎస్సీ, ఎస్టీ అధికారులు




మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను పరిశీలించినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. రాజీవ్ యువ వికాస్ చేయూత పై వెరిఫికేషన్ లో భాగంగా 230 ఎస్సీ, 110 ఎస్టీ లబ్ధిదారుల దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టి, ఎస్సి అధికారులు యాదయ్య, వీరేశం పాల్గొన్నారు.

## స్వగ్రామానికి సేవ చేస్తా..

### ఆలయాల అభివృద్ధి కోసం విరాళం
### తాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తా
### వ్యాపారివేత నరేష్ రావు

కొల్చారం (ప్రజాజ్యోతి ):
మానవసేవే మాధవ సేవ అంటూ సోమిశెట్టి రామారావు అంజమ్మ దంపతుల కుమారుడైన నరేష్ రావు స్వగ్రామానికి తన తోచిన విదంగా వ్యాపారవేత్త నరేష్ ఆర్థిక సహాయం అందించిన తీరు అభినందనీయమని పలువురు ప్రశంసించారు.శనివారం నాడు అంసానిపల్లి గ్రామంలో తాగునీటి సమస్య కోసం వ్యాపార వేత్త మూడు బోరు మోటర్లను ప్రజల దాహార్తి తీర్చేందుకు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆలయాల అభివృద్ధి కోసం వీరభద్ర ఆలయానికి రెండు లక్షల పదహారు వేల రూపాయలు. అనంతరం రేణుక ఎల్లమ్మ ఆలయ ధ్వజ స్తంభం





నిర్మాణం కోసం విరాళాలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. పేద కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.రాజకీయాలకతీతంగా అందరితో కలిసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ కమిటీ సభ్యులు తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయానికి తన వంతు సహాయంగా ధ్వజ స్తంభం కొరకు విరాళంగా ఇచ్చినందుకు వారి కుటుంబ సభ్యులకు రేణుక ఎల్లమ్మ తల్లి ఎల్లవేళలా తోడుండాలని గౌడ సంఘం సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో డీసీఎం ఎస్ వైస్ మాజీ చైర్మన్ గల్వా ఇంద్ర సేనారెడ్డి, నరేందర్, సత్యం, ప్రవీణ్ గౌడ్,రామాగౌడ్, నర్సాగౌడ్, యాదగిరి, తదితరులు ఉన్నారు.



## సీఎం సహాయనిధి పేదల పాలిటి వరం



**పరిగి, మే 03 పరిగి : (ప్రజాజ్యోతి) :** సీఎం సహాయనిధి పేదల పాలిట వరమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్ అన్నారు. పరిగి పట్టణంలోని శాంతినగర్ కు చెందిన రాపోల్ గోపాల్ గత నెలలో అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందాడు, దానికి సంబంధించిన సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అతనికి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ కుడుముల యాదయ్య, కుడుముల వెంకటేష్,అబ్దుల్ గని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ వ్యక్తి అదృశ్యం



**తాండూర్ మే 3 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం ఎల్మకన్న గ్రామానికి చెందిన సిరిగిరిపేట్ రవి అనే వ్యక్తి అదృశ్యమైన ఘటన కరన్ కోట్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత నెల 13న కూలి పనికి వెళ్ళొస్తానని ఇంట్లో భార్య స్వాతితో చెప్పి వెళ్లడని వివరించారు. ఉదయం వెళ్లిన తన భర్త రాత్రి అయినా కూడ ఇంటికి రాకపోవడంతో బంధువుల వద్ద ఎక్కడైనా ఉన్నాడేమోనని వెతికిన ఫలితం లభించలేదని కరన్ కోట్ పోలీసులకు శనివారం రోజు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అదృశ్యమైన వ్యక్తి భార్య స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## నిర్లక్ష్యంతోనే నిండు గర్భిణీ మృతి

◆ మాతా శిశు ఆరోగ్య ఆసుపత్రిలో ఘటన



**తాండూరు మే 3 ప్రజా జ్యోతి :** వికారాబాద్? జిల్లా తాండూరు పట్టణ శివారులో గల మాతా శిశు ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా నిండు గర్భిణీ స్త్రీ మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దేముల్ మండలం పాషాపూర్ తాండాకు చెందిన సుమిత్రా బాయ్ కి ముగ్గురు సంతానం ప్రస్తుతం సుమిత్రాబాయ్ 8నెలల నిండు గర్భిణిగా ఉంది. శనివారం ఉదయం పురిటి నొప్పులు అధికంగా రావడంతో ఆమెను కుటుంబ సభ్యులు హైదరాబాద్ రోడ్డు మార్గంలోని ప్రభుత్వ మతా శిశుఆసుపత్రికి తీసుకు వచ్చారు. గంటన్నరకు పైగా గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులతో బాధప డుతున్న అక్కడి వైద్యులు స్పందించక పోవడంతో తన భార్య మృతి చెందిందని భర్త జైసింగ్ ఆరోపించారు. ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని ఆశతో ఆసుపత్రికి వస్తే వైద్యుల నిర్లక్ష్యం కారణంతో 8 నెలల నిండు గర్భిణి ప్రాణం తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. శిశువుతో పాటు గర్భిణీ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు.

## మంజీరా నదిపై నిర్మించిన ఎత్తిపోతలను వినియోగంలోకి తేవాలి

◆ ఎత్తిపోతల నిర్వహణ ప్రభుత్వమే చూడాలి

◆ ఎత్తిపోతలు నిర్మించారు.. రైతుల పొలాలకు సాగునీరు ఇచ్చుడు మార్చారు..

◆ నారాయణఖేడ్ ప్రాంత వ్యవసాయానికి సాగునీరు ఇచ్చి రైతులను అందించాలి

◆ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్



**కల్హేర్. 3. మే. ప్రజాజ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో మంజీరా నదిపై సింగూర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ నుండి వెనుకబడిన నారాయణఖేడ్ ప్రాంతంలో వ్యవసాయానికి సాగునీరు ఇచ్చేందుకు ఉమ్మడి మనూర్ మండలంలోని పుల్ కుర్తి, తోర్నాల్, కారాముంగీ, బోరంచ, శాపూర్, న్యాల్కల్ మండలం అమీరాబాద్ గ్రామాల వద్ద 25 ఏళ్ల కిందట ఎత్తిపోతలను నిర్మించారని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు.. గత 36 ఏళ్ల కిందట పుల్కల్ మండలం సింగూర్ వద్ద 29.91 టీఎంసీల సామర్థ్యంతో సింగూర్ ప్రాజెక్ట్ నిర్మించారని అన్నారు. సింగూర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ నుండి వ్యవసాయని సాగునీరు ఇచ్చేందుకు మంజీరా నదిపై ఎత్తిపోతలను నిర్మిరారని అన్నారు. బోరంచ ఎత్తిపోతలు 20 కోట్లతో నిర్మించి సాగునీరు విడుదల చేసేందుకు ట్రాయల్ రన్ చేస్తే 80 చోట్ల లీకేజీలు కావడంతో నిరుపయోగంగానే ఉందని అన్నారు. ఎత్తిపోతల పనులు పూర్తి అయినా రైతుల పొలాలకు నీళ్లు మార్చారని అన్నారు నేటికీ రైతుల పొలాలకు సాగునీరు అందలేదు. ప్రభుత్వం ఏ లక్ష్యంతో అయితే ఎత్తిపోతల నిర్మించారో అది నెరవేరలేదు... కారాముంగీ ఎత్తిపోతల నిర్వహణ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకొని రైతులకు అప్పగించిన అన్నారు దీంతో ఆ ఎత్తిపోతలు కూడా మూలకు పడిందని అన్నారు.. ప్రభుత్వమే బాధ్యత తీసుకొవలని నిధులు కేటాయించాలని ఎత్తిపోతలను వినియోగంలోకి తీసుకవచ్చి రైతుల పోలాలకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు..

## కాలనీ అభివృద్ధి దిశగా నూతన సంక్షేమ సంఘం పనిచేయాలి

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ మే 3(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి "మధురా నగర్" నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య సంక్షేమ సంఘాలు వారధిగా ఉండాలని, కాలనీ అభివృద్ధి దిశగా నూతన సంక్షేమ సంఘం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు హేమంత్ రావు, ఉపాధ్యక్షులు మద్దయ్య, శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకయ్య, సంయుక్త సెక్రటరీ, కోశాధికారి కోటి రెడ్డి, సంయుక్త కోశాధికారి నవీన్ కుమార్, సభ్యులు వెంకట శాస్త్రి, అప్పల కె.ఆర్., పేరు భాషా షేక్, బి.రాజేశం, పి. చైతన్య, భరత్ కుమార్, జెవిపిస్, గోపీచంద్, సత్యబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ - తాండూర్ వికారాబాద్ జిల్లా

# తెలంగాణ డిగ్రీలో ప్రవేశాలకు ఆహ్వానం



● తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మరిన్ని కొత్త కోర్సులు

● సకల సౌకర్యాలతో సుశాలమైన తరగతి గదులు

● దోస్త్ ద్వారా నే ప్రవేశాలు

● కళాశాల ప్రిన్సిపల్ ఎస్ లక్ష్మణ్



**తాండూర్ మే 3 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు దోస్త్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ లక్ష్మణ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదు రోడ్డు మార్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గల డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులను ప్రవేశపెడుతూ హైదరాబాద్ నాంపల్లి విద్యా శాఖ ఆదేశాల జారీ చేసిందని చెప్పారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని డిగ్రీ లో నూతన కోర్సులను ప్రవేశ పెట్టిందని చెప్పారు. అందులో భాగంగా బి.ఎస్.సి,ఫిజికల్ సైన్సు, కంప్యూటరు సైన్స్, బి.ఎస్.సి, లైఫ్ సైన్సెస్, కంప్యూటరు సైన్స్, కోర్స్ లు కాగా బి కామ్, కంప్యూటర్ అప్లికేషన్, బిఎ, కంప్యూటర్ అప్లికేషన్స్, మాస్ కమ్యూనికేషన్,జర్న లిజం, సోసియలోజి, ఆంత్రోపాలజీ, సైకాలజీ, జియోగ్రఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి కోర్సులను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించామన్నారు. ఆయా కోర్సులలో అవసరం మేరకు డిజిటల్ ల్యాబ్ సౌకర్యం,హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం కలిగిన నాలుగు (4) అధునాతన డిజిటల్ తరగతుల నిర్వహణ, అత్యాధునిక నూతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వర్చ్యువల్ తరగతి గదులు వంటి ఏర్పాట్లు ఉన్నాయన్నారు. కోవిడ్ 19 కారణంగా విద్యవ్యవస్థలో అనేక అవంతరాలు సంభవించాయన్నారు. ముఖ్యంగా ఆన్లైన్ వేబినార్, సేమినార్, సదస్సులు, పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే విధానం అమలు చేస్తున్నమన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులు అందరు కూడా దోస్త్ దరఖాస్తు ద్వారా అడ్మిషన్ పొందాలని ఆయన కోరారు. శనివారం రోజు కళాశాల వద్ద కొత్త కోర్సుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ క్రింద ఇచ్చిన లింక్ https://dost.cgg.gov.in ద్వారా దోస్త్ అడ్మిషన్లు పొందవచ్చున్నారు.

## భారతదేశంలో మొదటి గోల్డ్ మెల్టింగ్ ఏటీఎం

● ఈ ఏటీఎంతో అనేక ప్రయోజనాలు ● ఇది ఏఐ ఆధార స్మార్ట్ ఆల్-ఇన్-వన్ నెక్స్-జెన్ గోల్డ్ ఏటీఎం ● బంగారు లావాదేవీలలో విప్లవాత్మక మార్పులు



India's first-ever AI-powered Gold Melting ATM, launched by Goldsikka Limited, today at a Press Conference at Goldsikka Limited, Begumpet. It's a fully automated machine to Buy, Sell, Exchange, Lease, Digitize, Monetize & buy gold Jewelry



**శేరిలింగంపల్లి, మే 03 (ప్రజాజ్యోతి) :** బంగారు లావాదేవీలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసు కుంటున్నాయి. సాంకేతికతతోనే ఇది సాధ్యమవు తుంది. దీనికి గోల్డ్‌సిక్కా 2022లోనే పూనుకుంది. అయితే, మరింత ఆధునికతతో ప్రజలలోకి వెళ్ల డంలో భాగంగా భారతదేశంలో మొదటి 'గోల్డ్ మెల్టింగ్ ఏటీఎం'ను బేగంపేటలో త్వరలో ప్రారం భించబడునుంది. ఈ సందర్భంగా గోల్డ్‌సిక్కా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ %ఇ% సీఈఓ ఎస్ వై తరుజ్ మాట్లాడుతూ ఈ ఏటీఎం ద్వారా బం గారాన్ని కొనడం, అమ్మడం, మార్చడం, లీజుకు ఇవ్వడం, డిజిటైజ్ చేయడం చేయవచ్చన్నారు. బంగారు రుణాలు మినహా అన్ని సేవలు ఇది అందిస్తుందని చెప్పారు. ఇందులో మనం ఆభర ణాలు కూడా కొనుగోలు చేయవచ్చన్నారు. ఇది పూర్తిగా ఆటోమేటెడ్ టెలర్ మెషిన్ అన్నారు. ఎటువంటి మానవ జోక్యం ఉండదన్నారు. ప్రప చంలో మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత గోల్డ్ మెల్టింగ్ ఏటీఎం ఇదన్నారు. ఈ అత్యాధునిక యంత్రం బంగారానికి సంబంధించిన అనేక సేవలు సమగ్రంగా అందిస్తుందన్నారు. భారతదేశంలో మొట్టమొదటి రియల్ టైమ్ గోల్డ్ ఏటీఎం 2022లో ప్రవేశపెట్టామని, ఈ విజయంతో తదుపరి తరం ఏటీఎం మరింత ఆధునికతతో ముందడుగు వేశామన్నారు. ప్రత్యేకంగా ఈ ఏటీఎంలో అగ్యుమెంటెడ్ రియాల్టీ (ఏఆర్) అనుభూతి లభిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా వినియోగదారులు ఆభరణాలను వర్చువల్‌గా ధరించవచ్చని, నచ్చితే కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఇది ప్రపంచంలో మొదటి 'ఆల్-ఇన్-వన్ గోల్డ్ ఏటీఎం' అన్నారు. ప్రపంచంలో మొదటి 'గోల్డ్ రియల్‌టైమ్ ఏటీఎం' ఎంతో ఆదరణ పొందిందన్నారు. భారతదేశంలోని చాలా రాష్ట్రాలలోనూ, విదేశాలలోనూ ఉన్నాయన్నారు. దుబాయ్, కైరో, రష్యా, టాంజానియా వంటి దేశాలలో అందుబాటులో కలవన్నారు. ఇకపై బంగారం కేవలం ఆభరణంగా కాకుండా, అది ఒక అసెట్ గా మారుతుందన్నారు. భవిష్యత్తులో ఇది కరెన్సీగా పరిగణించే అవకాశం ఉందన్నారు. క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా బంగారం కొనుగోలు చేయవచ్చన్నారు. వినియోగదారులు బంగారం అమ్మేటప్పుడు గోల్డ్‌ను ఈ మెషిన్‌లో డిపాజిట్ చేయాలన్నారు. అది మొదట మెల్ట్ చేసి బంగారం స్వచ్ఛతను పరిరక్షిస్తుందని చెప్పారు. అనంతరం ఆ బంగారానికి గల విలువను స్క్రీన్ పై చూపిస్తుందన్నారు. వినియోగదారులు ఆ విలువకు అంగీకారం తెలిపితే.. ఆ మొత్తాన్ని ఆయన బ్యాంక్ ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్ చేస్తుందన్నారు. పాత బంగారాన్ని కొత్త బంగారంగా మార్పిడి చేసుకునే అవకాశం కూడా కలదన్నారు.

## నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

జనగణన, కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాల వారికి న్యాయం



**శేరిలింగంపల్లి, మే 03 (ప్రజాజ్యోతి):** జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని, కులగణన ఆ అభి వృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జనగ ణనతో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ శనివారం హఫీజ్ పేట్ డివిజన్, మైత్రీ నగర్ కమాన్ వద్ద డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్,జితేందర్ ఆధ్వ ర్యంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి పాలభి షేకం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు, జనగణన కులగణన సామాజి కంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్య మైన విషయమని, 1872 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు. ఈ వివరాలు సేకరించ డం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా, ఉద్యోగం, ఎన్నో ఇతర ప్రయోజ నాలు ఉన్నాయన్నారు. కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు. మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగులు గౌడ్, బుచ్చిరెడ్డి, రమణయ్య, రామరాజు, అజిత్ కుమార్, మనోహర్, గణేష్ ముదిరాజ్, శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పట్టాభిరామ్ రాజేష్ గౌడ్, వరప్రసాద్, ప్రభాకర్, శివరాజ్, శ్రీనివాస్, రాము సత్యనారాయణ రాజు, శ్రీనివాస్ యాదవ్, భాష శివ, అభిషేక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్త పోరాటానికి పిలుపు




**కుత్బుల్లాపూర్ మే 3(ప్రజా జ్యోతి) :** ఐ ఎన్ టి యు సి 78ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు కార్మికుల రాజ్యం కాంగ్రెస్తోనే సాధ్యం ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ జగదీర్ గుట్ట ఐ ఎన్టియు సిఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మిక సంఘం 78వ ఆవిర్భావ వార్షికోత్సవాలను బాలాజీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ర్యాలీ నిర్వహించి జగదీర్ గుట్ట కమాన్ వద్ద ఐఎన్టీయూసీ జెండాను ఐ ఎన్ టి యు సి%ది% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ఆవిష్కరించి మాట్లాడుతూ 1947 మే 3న మహాత్మ గాంధీ జవహర్లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో భారతదేశ కార్మికులకు సంఘం ఉండాల నీ స్థాపించి మొదటి జాతీయ అధ్యక్షులుగా గుల్జార్ నంద నిర్వహించారు స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశ వ్యవసాయ పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని అనేకమైన కంపెనీలను చిన్న పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసి కార్మికులకు ప్రత్యేక చట్టాలు ఉండాలని 75 చట్టాలను తయారు చేసిందని భారతదేశ కార్మికుల పక్షాన ఉద్యమాలు నిర్వహించి చట్టాలు తెచ్చిందని అన్నారు 78 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న చట్టాలను బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ చట్టాలను రద్దు చేసిందని చట్టాలు నాలుగు భాగాలుగా విభజించి యజమాన్యాలకు అనుకూలంగా కార్పొరేషన్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చిందని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై భారతదేశంలోని కార్మిక సంఘాలను కలుపుకొని పోరాడుతామని అన్నారు నాలుగు కోడులు రద్దు చేసే వరకు ఉద్యమిస్తా మనీ జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తిగారు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలను కలుపుకొని ఢిల్లీలో ఆందోళన చేయనున్నమని దేశ వ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ జాతీయ ఆర్గనైజర్ కార్యదర్శి నడిమింటి నాగరాజు బాలాజీ చంద్రయ్య ఆరోగ్య రెడ్డి శ్రీధర్ రెడ్డి ర్యాలీలో పాల్గొని ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు.

## భారత విద్యా విప్లవానికి పునాది వేసిన దార్శనికులను సత్కరించిన లీడ్ గ్రూప్



● అత్యుత్తమ పాఠశాలలు విద్యాగురువులకు సన్మానం

● శిక్షా అవార్డ్స్ 2024-25 ప్రదానం




**శేరిలింగంపల్లి, మే 03 (ప్రజాజ్యోతి):** భారత విద్యా విప్లవానికి పునాది వేసిన దార్శనికులను లీడ్ గ్రూప్ సత్కరించింది. భారతదేశంలోని ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్ సంస్థ అయిన లీడ్ గ్రూప్, హైదరాబాద్‌లో శిక్షా అవార్డ్స్ 2024-25 యొక్క మూడవ ఎడిషన్‌లో జాతీయ, దక్షిణ మండల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. దేశంలోని అతిపెద్ద పాఠశాల అవార్డు కార్యక్రమాలలో ఇందులో మొదటిది. లీడ్ గ్రూప్ ద్వారా నిర్వహించబడే శిక్షా అవార్డ్స్, విద్యా శ్రేష్ఠత కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తూ, విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్న విద్య నిపుణులు ఉపాధ్యాయులను గుర్తించి, సన్మానించేందుకు ఉద్దేశించినది. ఈ పాఠశాలలు, స్థానం లేదా పరిమాణంతో సంబంధం లేకుండా, జాతీయ విద్యా విధానంకు అనుగుణంగా, బహుముఖ బోధన-అభ్యాస పద్ధతులను తమ తరగతి గదులలో ఖచ్చితమైన ప్రణాళిక, శిక్షణ, పర్యవేక్షణ ద్వారా విజయవంతంగా అమలు చేశాయి. 2024-25 శిక్షా అవార్డ్స్‌లో 2900కు పైగా పాఠశాలలు, 29,000కు పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల అవార్డు విభాగా లలో జాతీయ విజేతలు, జోనల్ విజేతలు రాష్ట్ర విజేతలు ఉన్నారు. ఈ సంస్థలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దిస్తున్నాయి. విద్యార్థుల సమక్షంలోని సమావేశాలు వంటి బహుళ కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మెరుగుపరిచాయి. ఈ అవార్డుల కార్యక్రమం ద్వారా భారతదేశ వ్యాప్తంగా 3000కు పైగా పాఠశాల నిపుణులు మరియు విద్యా వేత్తలను అవార్డులు, గుర్తింపుతో సన్మానిస్తున్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 27 పాఠశాలలు, తెలంగాణలో 28 పాఠశా లలు, తమిళనాడు, కర్ణాటకలలో ఒక్కో రాష్ట్రంలో 7 పాఠశా లలు ఉన్నాయి. లీడ్ గ్రూప్ సీఈవో సహ వ్యవస్థాపకుడు సుమీత్ మెహతా మాట్లాడుతూ... "పాఠశాలలు భారతదేశ భవిష్యత్తుకు పునాది. శిక్షా అవార్డ్స్... విద్యలో శ్రేష్ఠతను అవిశ్రాం తంగా అనుసరించే సంస్థలను గౌరవిస్తాయి. విజేతలందరికీ నా హృదయపూర్వక అభినం దనలు, వారు ఒక్కొక్క విద్యార్థి ద్వారా భారత విద్యా భవిష్య త్తును రూపొందిస్తున్నారు. వారి పని, నూతన ఆవిష్కరణలు, అచంచలమైన నిబద్ధత, ప్రతి విద్యార్థి అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరుస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమీత్ నిర్వహించిన స్కూల్ లీడర్‌షిప్‌పై మాస్టర్‌క్లాస్ కూడా నిర్వహించారు. లీడ్ గ్రూప్ భారతదేశం లోని ఏకైక స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ, ఇది తన ప్రత్యేకమైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎడ్‌టెక్ సిస్టమ్ ద్వారా పాఠశాల విద్యను రూపాంతరం చేయడానికి అంకితం చేయబడింది. 400ష పట్టణాలు, నగరాల్లో 8,500కు పైగా పాఠశాలలలో ఉనికిని కలిగి, లీడ్ గ్రూప్ 38 లక్షలకు పైగా విద్యార్థులను,60,000కు పైగా ఉపా ధ్యాయులను సాధికారపరుస్తుంది. 2012లో స్థాపించబడిన ప్పటి నుండి,లీడ్ గ్రూప్ భారతదేశంలోని పాఠశాలలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి కట్టుబడి ఉంది. పరిశోధన ఆధారిత పాఠ్యాం శాలు, బోధనా పద్ధతులను అత్యాధునిక సాంకేతికతతో కలిపి, విద్యార్థుల అభ్యాస ఫలితాలను, ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని మెరుగుపరు స్తుంది. దీని ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ భాగస్వామ్య పాఠ శాలలకు సమగ్ర విద్యను అందించడంలో సహాయపడుతుంది, విద్యార్థు లకు జీవితంలో విజయం సాధించే నైపుణ్యాలు ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంది. లీడ్ గ్రూప్‌ను సుమీత్ మెహతా మరియు స్మితా దేవోరా స్థాపించారు.

## డిగ్రీలో ప్రవేశాల కోసం జిల్లా స్థాయి దోస్త్ కేంద్రం ఏర్పాటు

**- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వెల్లడి**



**తాండూర్ మే 3 ప్రజా జ్యోతి :** 2025-2026 విద్యా సంవత్సరంలో డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు పొందడం కోసం దోస్త్ డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ ప్రకటన విడుదల చేసిందని కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ చెప్పారు. దీంతో తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీలో ప్రవేశం పొందడం కోసం జిల్లా స్థాయి దోస్త్ సహాయక కేంద్రాన్ని విద్యార్థులకు అందుబాటులో ఉండటం కోసం కళాశాల (ఎఫ్ఎసి) ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మణ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డిగ్రీ ఆన్లైన్ ప్రవేశాలు పొందే విద్యార్థులకు తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. కళాశాల దోస్త్ సమన్వయకర్త ఎస్. మహేందర్ రెడ్డి ని సంప్రదించి తగు సమాచారం పొందాలని విద్యార్థులకు సూచించారు. డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి సింగల్ విండో Dost: website https://dost.cgg.gov.in, ద్వారా సేవలను పొందవచ్చాన్నారు. ప్రవేశ ప్రక్రియ చాలా సులభ తరంగా ఉందని వివరించారు. విద్యార్థిని విద్యార్థులు ఎవరి సహాయం లేకుండా కుడా స్వయంగా డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చున్నారు. అడ్మిషన్ విషయంలో విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే ఈ కేంద్రాన్ని సందర్శించవచ్చని గుర్తు చేశారు. శనివారం నుండే దోస్త్ అప్లికేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. డిగ్రీలో ప్రవేశం పొందుకూరు విద్యార్థులు కళాశాల పని సమయాలలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అందుబాటులో ఉంటాయన్నారు. మరిన్ని వివరాల కోసం దోస్త్ సమన్వయకర్త ఎస్. మహేందర్ రెడ్డి, 9885583432,టెక్నికల్ కోఆర్డినేటర్లు సిఎచ్. కిషన్, 9959531273 ఆర్. అమర్ 9849432029 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## జగిత్యాల జిల్లా కోర్టును సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల ,మే03,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రం లో బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు జిల్లా కోర్టును సందర్శన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ సందర్భంగా బార్ అసోసియేషన్






సభ్యులు జిల్లా కోర్టు కు అవసరమైన మౌలిక సదుపాయాలు ,నూతన కోర్టు ,కోర్టు హాల్,నూతన పోస్టుల,అడ్వకేట్ ల సమస్యలు తదితర విషయాలపై జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి విన్నవించకోగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే.
ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి అందే మారుతి,ఉప అధ్యక్షులు మహేందర్,సీనియర్ అడ్వకేట్స్ జనార్దన్ రెడ్డి,బండ భాస్కర్ రెడ్డి,కొలుగురి దామోదర రావు,నరేందర్,,మదన్ మోహన్,ఎర్ర నర్సయ్య,లక్ష్మి నారాయణ,పాండు రంగ విఠల్ న్యాయవాదులు,తదితరులు,పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన జాయింట్ అక్షన్ కమిటీ

జగిత్యాల, మే 03, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా లోని ఎమ్మెల్యే క్వార్టర్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్



కమిటీ సభ్యులు. ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, మరియు పెన్షనర్స్ వారి యొక్క దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 57 అంశాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేయగా ముఖ్యమంత్రి మరియు మంత్రుల కమిటీ, అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు..ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మిరియాల నాగేందర్ రెడ్డి, కన్వీనర్ కందుకూరి రవిబాబు సభ్యులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ హై స్కూల్ విద్యార్థులను అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.

జగిత్యాల, మే 03, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోనీ ప్రభుత్వ పాఠశాలలో మొదటి ర్యాంక్ సాధించిన కే అమూల్య 580 సాధించగా, అశ్విత 561 ఎం శ్రీహిత 551 మార్కులు సాధించగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే





డాక్టర్ సంజయ్ కుమార్ ని కలువగా ఎమ్మెల్యే ర్యాంక్ లు పొందిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందు భవిష్యత్ లో కూడా మంచి మార్కులు సంపాదించి తల్లిదండ్రుల ,గురువుల పెరు ప్రఖ్యాతులు నిలబెట్టలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహమూర్తి,నాయకులు సుషిన్ ,హరీష్,ఉపాధ్యాయులు ధరణి, రఘుపతి, మంజునాథ్, అలివేలు మంగ, ప్రజుల ,గౌతమి, గంగారాం ,మంగ , ఉమ,తదితరులు పాల్గొన్నారు.

# భానుడు భగభగ జనం బేజారు

**ఉదయం తొమ్మిది తర్వాత ఎండ తీవ్రత అధికం**
**మధ్యాహ్నం సమయంలో నిర్మానుష్యంగా ఉంటున్న రోడ్లు**
**బయటికి వెళ్లామంటే జంకుతున్న ప్రజలు**
**ఇంటికే పరిమితం అవుతున్న చిన్నారులు, వృద్ధులు**
**వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

జగిత్యాల టౌన్, మే 3, (ప్రజాజ్యోతి)
తొలి కోడి కూసే వేళకు అంతా చల్లచల్లగానే ఉంటున్నది. ఉదయం తొమ్మిది కాకముందే సూర్యడు సుర్రుమంటున్నాడు.పదకొండు అయిందంటే చాలు భగ్గుమని మండిపోతున్నాడు. మబ్బులు పట్టినట్లు యాక్షన్ చేస్తున్నా మొత్తానికి ఎండలు ఝులక్ ఇసున్నాయి. పరిస్థితిని అంచనా వేసిన వాతావరణ



శాఖ జాగ్రత్త సుమా అని హెచ్చరిస్తుంది. పోయిన సారి ఎండలకు రోడ్డుపై ఆమ్లెట్ వేసుకున్నాం. కానీ ఈ సారి మాత్రం మండుతున్న ఎండలకు జనాలు జంకుతున్నారు.దగడు తగులకుండా జాగ్రత్తగా ఏ అపాయము ఆపద జరగకుండా తెలివిగా ఉండడమే మన దినచర్యలో భాగంగా ఉండాలి. మండే సూర్యుడి తాపం నుంచి ఎలా తప్పించుకోవాలో చెప్పేందుకే ఈ ముఖ చిత్ర కథనం. ప్రతి రోజురోజుకు సూర్యుడు భగభగలతో ప్రజలను అల్లాడిస్తున్నాడు. అందుకే ఈ వేసవిలో సూర్యుడి వేడి ఎండ తీవ్రత నుంచి తప్పించుకోవడానికి ఎన్నో జాగ్రత్తలు అవవసరం. మానవ శరీరం 32 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతను మాత్రమే తట్టుకుంటుంది. మానవుడు ఎండలో తిరుగడం వల్ల 35 డిగ్రీల సెంటీగ్రేడ్ కు చేరుకుంటే వడదెబ్బ సమస్య ఏర్పడుతుంది. 38 నుంచి 40 డిగ్రీల సెంటీగ్రేడ్ చేరుకుంటే ప్రాణాంతకంగా మారుతుంది. అధిక ఉష్ణోగ్రతకు గురైన వ్యక్తి ఐదు నుంచి వారం రోజుల్లో మృతి చెందే ప్రమాదం ఉంది. సాధారణంగా ఐదేళ్లలోపు 60 ఏళ్ల పైబడ్డవారు తొందరగా వడదెబ్బకు గురవుతారు. ముఖ్యంగా గర్భిణీల శరీరంలో తేమశాతాన్ని కాపాడు కోకుంటే వడదెబ్బ తగులుతుంది. రక్తకణాలు తగ్గుతుంటాయి. కిడ్నీలు, ఊపిరితిత్తులు, కాలేయం మీద పడుతుంది, వడదెబ్బ లక్షణాలు వడదెబ్బకు గురైన వారి శరీరంలో నీటిశాతం లోపించి బాడీ డిహైడ్రేట్ అవుతుంది. శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతుంది. దీని వల్ల గుండె, రక్తనాళాలు, కాలేయం, మూత్ర పిండాలు దెబ్బతింటాయి. ఒంట్లోని లవణాలు చెమట రూపంలో బయటకు వెళ్లిపోవడంతో మనిషి నీరసించిపోతారు. జ్వరం, వాంతులు, విరేచనాలు, తల తిరుగడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. అధిక ఉష్ణోగ్రత వల్ల పల్స్ పడిపోతుంది. మతి కోల్పోవడం, కోమాలోకి వెళ్లడం, మూత్రం పసుపచ్చగా రావడం లాంటి లక్షణాలు ఉంటాయి. చికిత్స వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడలోకి తీసుకురావాలి. బట్టలను వదులు చేసి 25-30 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉన్న నీటితో శరీరాన్ని తడుపాలి. దీనివల్ల శరీరంపై ఉండే రక్తనాళాలు తగ్గిపోకుండా ఉంటాయి.

### శరీర ఉష్ణోగ్రత తగ్గేలా చూడాలి గజ్జలు, చంకలు, మెడపై ఐస్ ప్యాక్లు

పెట్టాలి. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స అందించాలి. పాటించాల్సిన జాగ్రత్తలు ప్రధానంగా మద్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో తిరుగక పోవడం ఉత్తమం ఏదైనా పనిమీద బయటకు వెళ్లాల్సి వస్తే తలకు ముఖానికి ఎండ తగులకుండా జాగ్రత్త పడాలి. టోపి, గొడుగు, తలపాగా ధరించాలి. ఇల్లు కార్యాలయాల్లో చల్లటి వాతావరణం ఉండేలా చూసుకోవాలి. ప్రతిరోజు 5 లీటర్లకు తక్కువ కాకుండా నీరు తాగాలి. నీరసంగా అనిపిస్తే ఓఆర్ఎస్, గ్లూకోజ్ కలిపిన నీటిని తీసుకోవాలి. ఆహారంలో ఎక్కువగా ద్రవ పదార్థాలు ఉండేలా చూసుకోవాలి. కారం మసాలాలకు వీలైనంత దూరంగా ఉండాలి. కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలను ఎక్కువగా తీసుకోవాలి:వేపుడు పదార్థాలు కాఫీ, ఫాస్ట్ఫుడ్ ఆల్కహాల్ తాగడం మానేయాలి. ముఖ్యంగా యోగా, నడకకు ప్రాధాన్యం ఇవ్వాలి. వదులుగా ఉండే కాటన్ దుస్తులనే ధరించాలి. వృద్ధులకు దెబ్బే జాగ్రత్తలు 60 ఏళ్లు దాటిన వారు ఉదయం 8 గంటలలోపే నడక, వ్యాయామాన్ని పూర్తి చేసుకోవాలి. మధుమేహంతో బాధపడేవారు వీలైనంత త్వరగా అల్పాహారాన్ని తీసుకోవాలి. భోజనానికి మధ్యలో బార్లీ నీరు, పల్చని మజ్జిగ ఖర్జురాలు కాచిన నీటిని తాగితే మంచిది. సాయంత్రం పూట చెరుకు రసం, నిమ్మరసం, అల్లం రసం తాగాలి. 5 గంటల తర్వాతే బయటకు రావాలి. చిన్నారుల భద్రం వేసవిలో వచ్చే ఇన్ఫెక్షన్లు, ఎండాకాలంలో ఆటలమ్మ వచ్చే ప్రమాదం ఎక్కువ. చెమట ఎక్కువగా పోవడంతో శరీరం చల్లబడే ప్రక్రియ దెబ్బతిని వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది. ఆరేళ్లలోపు వారితో శరీర ఉష్ణోగ్రత పెరుగడం వల్ల ఫిట్స్ వస్తాయి.కలుషిత నీరు తాగవద్దు.కలుషి నీరు తాగడం వల్ల టైఫాయిడ్, హైపటైటిస్ నీరు తాగడం వల్ల కూడా వ్యాప్తిస్తాయి.డిహైడ్రేషన్ ఏ కామెర్లుకూడా వ్యాప్తిస్తాయి. డిహైడ్రేషన్ వల్ల మూత్రం ఆగిపోయి మూత్రపిండాలపై ప్రభావం చూపవచ్చు.వేసవిలో ఆహార పదార్థాలు త్వరగా చెడిపోతాయి. నిల్వచేసిన మాంసాహారం మంచిది కాదు. జాగ్రత్తలు
పిల్లలకు మెత్తని పల్చని నూలు దుస్తులను వేయాలి. సబ్బుకు బదులుగా సున్ని పిండితో స్నానం చేయించాలి. చెస్, కార్యం లాంటి ఇండోర్ గేమ్స్ ఆడేలా చూడాలి. నీళ్లుద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకునేలా చూడాలి. బయటి ఆహారానికి దూరంగా ఉంచాలి. కూరల్లో మసాలాలు తగ్గించాలి. పండ్లు, కూరగాయాలు ఎక్కువగా తినిపించాలి. మూర్చ వ్యాధి, జ్వరం, చర్మ వ్యాధులు ఉన్నవారిని ఈతకు దూరంగా ఉంచాలి.

### ఎండలో ఈత కొట్టవద్దు ఎండలో ఈత కొట్టడం వల్ల వడదెబ్బ తగిలే

ప్రమాదం ఉంటుంది. ఉదయం సాయంత్రం వేళల్లోనే ఈతకు వెళ్లాలి. చెవులు, కండ్లను



సంరక్షించుకునేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువులు, బావుల్లో దాగుడు మూతలు అడుగు భాగానికి వెళ్లి మట్టి తేవడం వంటి ఆటలు ఆడకుండా చూడాలి. నీటిలో ఎవరు ఎక్కువ సేపు దాక్కుంటారోననే వందాలు కాయడం కూడా అనర్థాలకు దారి తీస్తుంది. కాలువల్లో ఈత కొట్టే వారు ప్రవాహానికి ఎదురీదడం మంచిది కాదు.
కొబ్బరి నీళ్లు పండ్ల రసాలు తాగడం మంచిది.కాఫీలు, టీలకు వీలైనంత దూరంగా ఉండాలి. తీసుకునే ఆహారంలో ఉప్పు, నీరు, పోషక విలువలు తగినంత ఉండేలా చూసుకోవాలి. వేపుడు పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని కొంచెం కొంచెంగా తీసుకుంటే మంచింది. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎప్పుడు వెంట ఉంచుకోవాలి. వేసవి ఎండకు శరీరం చెమటలు కక్కుతుంది. ఇలాంటి సమయంలో చెమటను బాగా పీల్చగలిగే, వదులు దుస్తులను ధరిస్తే ఎంతో హాయిగా ఉంటుంది, చెమట వల్ల వీటితో ఎలర్జీలు కలిగే ప్రమాదం ఉంటుంది. ఖద్దరుతో ఈ సమస్య ఉండదు.వదులుగా ఉండే దుస్తులు టోపీ పెట్టుకోవాలి.వేసవిలో గర్భిణులతో పాటు కడుపులోని బిడ్డ కూడా ఇబ్బంది పడాల్సి వస్తుంది. కాబట్టి వీలైనంత మేరకు వదులుగా ఉండే దుస్తులనే ధరించాలి. అని కూడా మెత్తగా సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవాలి. నలుపు, ముదురు రంగు దుస్తులు త్వరగా వేడిని గ్రహిస్తాయి. కాబట్టి సమ్మర్లో వాటిని దూరం పెట్టాల్సిందే. నెత్తిపై టోపి పెట్టుకోవడం గొడుగును వెంట తీసుకెళ్లడం మంచిది. ద్రవాహారం ఎక్కువగా తీసుకోవాలి ఈకాలంలో ఆకలి మందగిస్తుంది. ఆహారంలో రసం, సాంబార్ కు ప్రాధాన్యమివ్వాలి. వ్యాయామం చేసేవారు నీళ్లలో కాస్తంత ఉప్పు, నిమ్మరసం కలిపి తీసుకుంటే శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది.
తాటి ముంజలు, కొబ్బరి బొండాలు చాలా మంచివి. వేసవిలో ఎదురయ్యే అన్నిరకాల జీర్ణ సమస్యలను తాటి ముంజలు దూరం చేస్తాయి. డిహైడ్రేషన్ వల్ల వచ్చే తలనొప్పిని తగ్గించడంలో కొబ్బరి నీళ్లు ఎఫెక్టివ్గా పనిచేస్తాయి. శరీరంలోని బ్యాక్టీరియాను బయటకు వంపి, యూరినరీ ఇన్ఫెక్షన్లు రాకుండా తోడ్పడుతాయి. జీర్ణశక్తిని పెంచుతుంది. శరీరానికి కావాల్సి న ఫైబర్ను అందిస్తుంది. కీరదోస జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఊపిరితిత్తులు, కాలేయంలోని వేడిని నిరోధించడంలో కీరదోస సమర్థవంతంగా పనిచేస్తుంది. సమ్మర్లో కలిగే చర్మవ్యాధులను తగ్గిస్తుంది. మెదడును ఉత్సాహపరిచి, తలపై ఉష్ణోగ్రతను నిరోధిస్తుంది. నీరు నినక్కచ్చిగా ఈ కాలంలో మంచీనీరే దివ్యౌషధం. ఎండా కాలంలో వేడి అధికమైనప్పుడు శరీరం నుంచి చెమట రూపంలో నీరు ఎక్కువగా బయటకు వెళ్లిపోతుంది. కాబట్టి వడదెబ్బ, ఎండ నుంచి ఉపశమనం కోసం డీహౌడ్రేషన్ రాకుండా మంచినీటినే ఎక్కువగా తీసుకోవాలి. వీటితో పాటు నిమ్మరసం, చెరుకు రసం, మజ్జిగ తాగడం వల్ల ఎండలతో కలిగే ఇబ్బందుల నుంచి ఉపశమనం




పొందొచ్చు.ఎండవేడికి చిన్న పిల్లలు త్వరగా నీరసించిపోతారు తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే చిన్నారులను రక్షించుకోవచ్చు.

**డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ పిల్లల వైద్య నిపుణులు భారతి హాస్పిటల్ వారు ఈ క్రింది విధంగా వివరిస్తూ.**



పసి పిల్లలకు వేసవి గండం ఉండనే ఉంటుంది. తగిన ఏర్పాట్లు చేసుకుంటే సులభంగానే ఉంటుంది. ముఖ్యంగా ఈ సీజన్ లో ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. దీంతో డీహైడ్రేషన్ ప్రభావం పొంచి ఉంటుంది. ఎండాకాలంలో చిన్న పిల్లల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని ఆర్ శ్రీనివాసు క్రింది విధంగా తెలిపారు. వేసవి ప్రభావం తీవ్రంగా ఉండడం మూలంగా చిన్న పిల్లలు వారి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే ఎండ నుంచి రక్షించుకోవచ్చును.
ఫంగస్, చెమట వల్ల చర్మ ఇన్ఫెక్షన్ల తీవ్రత కూడా ఎక్కువగానే ఉంటుంది. నీటి కొరత కారణంగా, జల కాలుష్యం కూడా ఎక్కువే. అతిసార తదితర రుగ్మతలు పసిపిల్లలకు సమస్యలు సృష్టిస్తాయి. చికెన్ ఫాక్స్ కూడా వేసవిలోనే ఎక్కువ ఎండ అధికంగా ఉండే సమయంలో పిల్లల్ని బయటికి పంపకూడదు. పలుచని కాటన్ దుస్తులే వేయాలి. తరచూ ఓఆర్ఎస్. కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు, తదితర పదార్తాలు ఇస్తూ ఉండాలి. కాచి చల్లార్చిన నీళ్లే ఉత్తమం, చర్మం మీద వేడి పొక్కులు వస్తే కాలమైన్ లాంటి లోషన్లు వాడాలి. జ్వర, నీరసం, వికారం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలి వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు పాటించాలి.

# నీట్' పరీక్షకు భద్రత ఏర్పాట్లు

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీపీ

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), మే 3:
రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రంలో నేడు నిర్వహించనున్న నీట్ నిర్వహణకు




మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన 04 పరీక్ష కేంద్రాలు తెలంగాణ ఆదర్శ పాఠశాల రాజీవ్ నగర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, డిగ్రీ కాలేజ్ లోని పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా , మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. మంచిర్యాల్ లో నాలుగు సెంటర్లలో నీట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, నీట్ పరీక్ష ను ప్రశాంతమైన వాతావరణం లో నిర్వహించడం లో భాగంగా సెంటర్లను విజిట్ చేయడానికి రావడం జరిగింది అన్నారు. నాలుగు సెంటర్లలో 1224 మంది స్టూడెంట్స్ ఉన్నారు వాళ్ళకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందనీ ,పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఏరియాలలో 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం నలుగురు కంటే ఎక్కువ మంది ఉండకుండా చూస్తాము. సెక్టార్ సూపరిండెంట్ తో మాట్లాడడం జరిగింది. లోపల ఉన్న అన్ని సిస్టమ్స్ ఇన్విజి లెటర్స్ అందరికీ కూడా ప్రత్యేకంగా ఇన్స్ట్రక్షన్స్ లను కమిటీ ద్వారా ఇస్తారు. పోలీస్ సిబ్బంది జాగ్రత్తగా బయట వారిని తనిఖీ చేసి లోపలికి పంపడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్త్ పటిష్టంగా ఏర్పాటు చేస్తాము అని సీపీ తెలిపారు. విద్యార్థులు సెంటర్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లొద్దని, విద్యార్థులకు తల్లితండ్రులు పరీక్ష కేంద్రాలకు అనుమతి సమయం కన్నా ముందుగా వచ్చి పోలీస్ వారికీ సహకరించగలరు అని సూచించారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఇన్స్పెక్టర్ పూరుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## నవదుర్గ ఆలయానికి కోటి రూపాయల నిధుల మంజూరు పత్రాన్ని అందచేసిన కవిత

జగిత్యాల, మే03, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవదుర్గ ఆలయా అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు నిధుల మంజూరు పత్రాన్ని నవదుర్గ సేవా సమితి సభ్యులకు జిల్లా తొలి జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యం లో అందజేసిన బి ఆర్ ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవితక్క జగిత్యాల జిల్లా అభివృది కి ఎల్లపుడు పాటు పడుతా అని కవితక్క



చెప్పారు.అమ్మవారి దయ అందరిపై ఉండాలని కోరుకుంటూ నిధులు మంజూరు చేసినందుకు కల్వకుంట్ల కవితక్క కి మరియు జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ కి నవదుర్గ సేవా సమితి సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి శ్రీనివాస్ అంగారి నాగరాజు బుస ఉమాపతి అనుమల్ల వాసు అంగారి విజయ్ కుమార్ సిరపురపు జితేందర్ గుండేటి వెంకట రమణ అనుముల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### –జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల,మే 3,(ప్రజాజ్యోతి):



జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (మే 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన కొలపనేని

సత్తుపల్లి మే3 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల మాజీ ఉపసర్పంచ్ కొలపనేని ధనుంజయ



పుట్టినరోజు సందర్భంగా సుమారు 100మంది ఉపాధి హామీ కూలీలకు స్వీట్స్, మజ్జిగ పంపిణీ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఉపాధి హామీ కూలీల మధ్యలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు ఎండ తీవ్రతను బట్టి మజ్జిగ పంపిణీ చేయడం వల్ల కాస్త ఉపశమనం కలుగు తుందని, ఇలా సేవా కార్యక్రమాలు చేయటం ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి లారీ యూనియన్ అధ్యక్షులు రావి నాగేశ్వరరావు,పానేం ఈశ్వర్ ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 42వ డివిజన్ లో మంజూరైన కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కులను లబ్దిదారుల కుటుంబాలకు రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి లబ్దిదారులకు చెక్కులు క్యాంప్ కార్యాలయంలో అందజేయడం జరిగింది.

## మోదుగుముడి రిషితకు మట్టా అభినందన

సత్తుపల్లి మే3 ప్రజా జ్యోతి: పట్టణంలోని శ్రీ చైతన్య విద్యాలయం స్కూల్లో పదవ తరగతి ఇటీవల ప్రకటించిన ఫలితాలలో మోదుగుమోడి రిషిత కు టౌన్ 3 ర్యాంక్, 582మార్కులు రావటంతో,



శనివారం డాక్టర్ మట్టా నివాసంలో ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. మంచి భవిష్యత్తు ఉందని, మంచి గోల్ తో ముందుకు వెళ్లాలని, ఉన్నత శిఖరాలకు చేరుకొని, లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, తల్లిదండ్రుల కు,సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు,విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాకర్లపల్లి వాసి హేమంత్ కర్ణాటకలో మృతి



సత్తుపల్లి మే3 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పరిమి శ్రీనివాసరావు శ్రీలతల కుమారుడు పరిమి హేమంత్ (24) కర్ణాటకలో గల చిందాసి మండలంలో ఓ ప్రైవేట్ కంపెనీలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఒక్క గాని ఒక్క కుమారుడు, చేతికి అంది వచ్చిన కుమారుడు ఒక్కసారిగా మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు ఉప్పకూలిపోయారు. కాకర్లపల్లి గ్రామం అంతా విషాదఛాయలు కమ్ముకున్నాయి. అందరికీ సుపరిచితుడైన శ్రీనివాస్ రావు ఇంట్లో మరణ వార్త తెలియగానే గ్రామంలో ఉన్న అందరూ ఆయన ఇంటి వద్దనే గుమి కూడు కన్నారు. వెంటనే కుటుంబ సభ్యులు కర్ణాటక చేరుకొని మృతదేహాన్ని కాకర్లపల్లికి తీసుకువచ్చి ఉన్నారు.

## తడిసిన ధాన్యం ను కొనుగోలు చేయాలి

### కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్

నేలకొండపల్లి, మే 13 ప్రజా జ్యోతి : తడిసిన ధాన్యం ను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కు మండల కమిటి ఆధ్వర్యంలో వినతి పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు దాటినప్పటికీ కాంటాలు



వేయటం లేదని మండిపడ్డారు. కాంటాలు వేసిన బస్తాలను ఎగమతులు చేయటం లేదని అగ్రహాం వ్యక్తం చేశారు. ఇదే అదునుగా మిల్లర్లు రైతులను నిలువుదోపిడి చేస్తున్నారని అన్నారు. తరుగు పేరుతో ఇబ్బందులు పెడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవటం లేదని అన్నారు. కొనుగోలు అలసత్వం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే కోనుగోలు, కాంటాలు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం కుల గణన నిర్ణయం పట్ల మోడీ చిత్రపటం కు షాలాభిషేకం చేశారు. కాశ్మీర్ లో టెర్రరిస్టుల దారుణాల ను నిరసిస్తూ పాకిస్తాన్' జెండాను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రవికుమార్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మన్నె కృష్ణారావు, మల్లేబోయిన గోవిందరావు, కోటి హనుమంతరావు, తంగెళ్ల సతీష్, తొగాటి నాగచారీ, కందరబోయిన గోపి. కొండా హర్ష, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

- రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలిలి
- రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలులి
- పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలిలి
- ఖమ్మం ఖిల్లా రోప్ వే రోడ్డు సాధ్యమైనంత విస్తరించాలిలి
- జూన్ 2026 వరకు ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు పూర్తిలి
- ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ మార్పుల మేరకు మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఖమ్మం నగర వాసులు మరోసారి ఇబ్బందులకు గురి కావద్దని ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేశామని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. 3 లక్షల 50 వేల క్యూసెక్కుల వరద ఉధృతి తట్టుకునేలా 8.5 కిలోమీటర్లకు పైగా రిటైనింగ్ వాల్ రెండు వైపులా పూర్తి చేయాలని, ఇప్పటి నుండి సంవత్సర కాలంలోగా పనులు పూర్తి కావాలని అన్నారు.

రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. నాగార్జున సాగర్ లో తెగిపోయిన యూ.టి వెంటనే పునః నిర్మించాలని అన్నారు. మే నెలలో ఆ పనులు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. షటర్స్ దగ్గర ఏవైనా మరమ్మత్తులు ఉ ంటే చేపట్టాలని అన్నారు. మంచుకొండ లిఫ్ట్ దగ్గర హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పనులు ప్రతిపాదించాలని అన్నారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద 8.5 కిలో మీటర్ల మురుగు నీటి కాల్వ పూర్తి స్థాయిలో నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాశ్వత ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. ఎస్టిపి ద్వారా శుద్ధి చేసిన మురుగు నీటినీ మనం ఖమ్మం నగరంలో గార్డెనింగ్, మొక్కల పెంపకం, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్లపై మనకు కమాండ్ ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు రాక ధాన్యం కొనుగోలు సమస్యలు అధికంగా ఉన్నాయని, అకాల వర్షాలకారణంగా రైతులు నష్టపోతున్నారని, రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచి, రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లోజరుగుతున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రెగ్యులర్ గా పత్రికల్లో వార్తలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఆర్ %డ% బీ, పంచాయతీ రోడ్లకు ఇరు వైపులా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోడ్డు సాధ్యమైనంత వరకు విస్తరించాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. రోప్ వే స్టేషన్ దగ్గర వరకు ప్రయాణికులు వచ్చేలా చూడాలని మంత్రి సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వరకు జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రోడ్లు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ధంసలాపురం ఎగ్జిట్ దగ్గర రైల్వే లైన్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వైద్య కళాశాల నిర్మాణ శంకుస్థాపన త్వరలో జరుగుతుందని, ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో అన్ని ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని, పాత సామాను పూర్తిగా తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు జరగాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. నగరంలో జరిగే పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అవసరమైన పట్టా భూముల సేకరణ కోసం రైతులతో చర్చలు జరుపుతున్నామని, నాగార్జున సాగర్ భూములను అభివృద్ధి చేసి పరిహారంగా అందిస్తామని చెప్పి రైతులను ఒప్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటి వరకు 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర క్రింద 112 కోట్లు, సన్న రకం వడ్ల బోనస్ క్రింద 12 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉ న్నాయని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ 29 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు రూపకల్పన చేశామని, నగర కార్పొరేషన్ నుంచి కూడా 3 కోట్ల నిధులు వచ్చాయని, సాయిల్ టెస్టింగ్ పనులు జరిగాయని కలెక్టర్ తెలిపారు. జూన్ 2026 వరకు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి 3 కోట్ల నిధులతో బటర్ ఫ్లై పార్క్, చిల్డ్రన్ పార్క్, వాటర్ ఫౌంటెన్, బోటింగ్ పనులు మే నెలాఖరు వరకు పూర్తవుతాయని అన్నారు. హరిత నిధి ద్వారా వచ్చిన 1.28 కోట్ల నిధులతో పార్క్ 110 హెక్టార్ల భూమి ఫెన్సింగ్, ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించామని అన్నారు. 4.5 కిలో మీటర్ల మేర సైకిల్ ట్రాక్ పూర్తి చేశామని అన్నారు. నర్సరీ లో కమ్యూనిటీ కిచెన్ నిర్మించామని అన్నారు. పులిగొండ్ల ఎకో టూరిజం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 8 వేలకు పైగా విద్యార్థులు పర్యటించారని తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, మునిసిపల్, టూరిజం, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సివిల్ సప్లై, డి.ఆర్.డి. ఓ., ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దంపు యార్డుకు తరలిస్తున్న చెత్త వాహనాలను అడ్డుకున్న వరసిద్ధి కాలనీవాసులు

### దంపు యార్డ్ హటావో... కోతి రాంపూర్ బచావో నినాదంతో ఆందోళన

### దంపు యార్డ్ సమస్య పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తాం

కరీంనగర్ బ్యూరో, మే 03, (ప్రజాజ్యోతి) దంపు యార్డ్ హటావో , కోతి రాంపూర్ బచావో నినాదంతో స్థానిక వరసిద్ధి కాలనీ ప్రజలు , నాయకులు శనివారం రోజున రోడ్డెక్కి






నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు వరసిద్ధి నగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి , డంప్ యార్డ్ వద్ద చెత్త తరలింపు వాహనాలను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వరసిద్ధి కాలనీ వాసులు మాట్లాడుతూ ఎండ తీవ్రతతో దంపు యార్డ్ వద్ద నిత్యం మంటలు చెలరేగుతున్నాయని, దట్టమైన పొగతో స్థానిక చుట్టుపక్కల ప్రజలు, కాలనీవాసులు చాలా ఇబ్బందులనుఎదుర్కొంటున్నామని తెలిపారు. సరిగా ఊపిరి తీసుకోలేక అనేకమంది అస్వస్థత గురవుతున్నారని, ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధుల తో అనారోగ్య బారిన పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా వేసవి సెలవుల్లో పిల్లలు బయటికి వచ్చే పరిస్థితి లేదని , పొగతో లేని వ్యాధుల బారిన పిల్లలు పడితే వారి భవిష్యత్తు ఏమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దంపు యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం, అధికారులు , ప్రజా ప్రతినిధులు తక్షణం చర్యలు తీసుకోకపోతే , కోతి రాంపూర్ చుట్టూ ఉన్న ప్రాంత ప్రజలు, వివిధ పార్టీల నేతల తో దంపు యార్డ్ సమస్య పరిష్కారం కోసం అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసి తగిన కార్యాచరణతో ఆందోళన, పోరాట కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: స్థానిక నగర అభివృద్ధి లో రాజీపడేది లేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని 49 వ డివిజన్ మామిల్లగూడెం లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లు, స్మార్ట్ డ్రైన్ లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ. 40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ





పనులకు మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలు పాత పద్ధతిలో కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. నిర్మాణం చేసేప్పుడు కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు వాటి నిర్మాణంలో నాణ్యత లేకపోతే కమీషనర్ కు సమాచారం ఇవ్వాలని మంత్రి తెలిపారు. నిర్మాణం సరిగ్గా జరగకపోతే నీరు నిలవడం జరిగి ఈగలు, దోమలు వ్యాపించి రోగాలు దరి చేరతాయని అన్నారు. ఖాళీ స్థలాల యజమానులు శుభ్రం చేయించుకోవాలని లేనిచో నగర పాలక సంస్థ నుంచి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ఖమ్మం నగరం ఆనందమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. రోడ్లపై గుడులు, మసీదులు, చర్చ్ లు నిర్మిస్తే వాటి పై మొదటిలోనే చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ పనులు చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న ఏం లాభం

### జిల్లా రైతాంగానికి తీరని అన్యాయం: రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గోదావరి జలాల సాధన కోసం కొత్తగూడెం లో భారీ ప్రదర్శన,సభ

### ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగా రెడ్డి

కొత్తగూడెం, మే 3, ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల సాధన కోసం పోరాటం ఉధృతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శనివారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని, పాత డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం పాతబస్ డిపో నుంచి పద్మశాలి కళ్యాణ మండపం వరకు వందలాది మందితో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మచ్చ వేంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సు లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రాజెక్టు



కోసం సాగు భూములు ఇచ్చిన రైతులకే సాగునీరు ఇవ్వకుండా చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టు డిజైన్లు ఎవరి ప్రయోజనం కోసం మారుస్తున్నారని ప్రశ్నించారు. మంత్రి భూములకోసం జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తారా అని మండిపడ్డారు. డిజైన్ మార్చడం వల్ల జిల్లాలో నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్లు లేకుండా పోయాయని ఇది జిల్లా ప్రజలకు చేసిన తీవ్ర అన్యాయమని అన్నారు. జిల్లా రైతాంగం రాజకీయాలకతీతంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి పాత డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

#### రీడిజైన్లు ఎవరి ప్రయోజనం కోసం? మంత్రి భూములకోసమా? కమీషన్ల కోసమా?.. సిపిఎం సూటి ప్రశ్న

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాకు అన్యాయం జరుగుతుంటే జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల సాధన కోసం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, ఎంపీ తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహాప్రస్థానం పాదయాత్ర వందరోజులు 2600 కి.మీ, చేశామని, పోతినేని సుదర్శన్ నాయకత్వంలో మహారైతు పాదయాత్ర చేశామని తెలిపారు. తలాపునే గోదావరి పోతుంటే జిల్లా రైతులు సాగు నీరు లేక అవస్థలు పడుతున్నారని సిపిఎం సాగునీటి ప్రాజెక్టుల కోసం పోరాటం చేసిందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు వచ్చిందని సంతోషపడ్డ ప్రజలకు మిగిలింది విషాదమేనని అన్నారు. డిజైన్ మార్చి గోదావరి జలాలను తరలించుకుపోతుంటే చూస్తూ ఊరుకోవద్దని సాగునీటి సాధనకు మరో ఉద్యమం చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న చెరువులన్నింటికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటి సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, డిస్ట్రిబ్యూటరీ కాల్వలను పూర్తి చేయాలని, జిల్లా రైతాంగానికి నీళ్ళు ఇవ్వకుండా తరలిస్తే చూస్తూ ఊరుకోమని జిల్లా వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఎ జె. రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్ , జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, కొండపల్లి శ్రీదర్, ఎస్ ఏ నబి, గడ్డం స్వామి, నిమ్మల వేంకన్న, భూక్యా రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, ముదిగొండ రాంబాబు, యాసా నరేష్, సత్రపల్లి సాంబశివరావు, మోరంపూడి శ్రీనివాసరావు, మండల కార్యదర్శులు కొమరం కాంతారావు, ఆలేటి కిరణ్, ఈసం నర్సింహారావు, పాకాల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో గురుపూజ మహోత్సవం



చొప్పదండి, మే 3(ప్రజా జ్యోతి): పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332 వ ఆరాధన గురుపూజ మహోత్సవము ఈనెల 7న జరుగుతుందని చొప్పదండి శ్రీ హరి హర క్షేత్రం కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 7:30 గంటలకు పంచ అమృతాలతో శ్రీమాతా గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ రమా సత్యనారాయణ స్వామి, శ్రీ భక్తా ఆంజనేయ స్వాములకు అభిషేకము జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటలకు మద్విరాట్ పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి గురుపూజ కార్యక్రమం,ఉదయం 10:00 కు హెూమం, మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషముల నుండి అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## సీనియర్ ఆర్టిస్టు రాజేష్ (బిట్టు) హఠాన్మరణం

**-సంతాపం తెలియజేసిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

హైదరాబాద్ బ్యూరో, మే 03(ప్రజాజ్యోతి): సీనియర్ ఆర్టిస్ట్, డిజైనర్ రాజేష్ (బిట్టు) బ్రెయిన్ స్ట్రోక్ తో శనివారం తెల్లవారుజామున కన్నుమూశారు. గత మంగళవారం ఉదయం అనారోగ్యానికి గురైన బిట్టు.. రెండ్రోజుల పాటు శ్రీనగర్ కాలనీలోని నిఖిల్ ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం నిమ్స్ కు తరలించగా నిమ్స్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రాజేష్ స్వస్థలం నల్గొండ జిల్లా మిర్యాలగూడ. కాగా శనివారం సాయంత్రం ఆయన బౌతిక కాయానికి కొల్లూరు డబుల్ బెడ్రూం సమీపంలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. అత్యంత పిన్న వయసులో బిట్టు చనిపోవడంతో కుటుంబసభ్యులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆంధ్రప్రభ దినపత్రికలో డిజైనర్ గా కెరీర్ ప్రారంభించిన బిట్టు.. అనంతరం ఆంధ్రజ్యోతి, మనం దినపత్రికల్లో సీనియర్ ఆర్టిస్టుగా గుర్తింపు పొందారు. వెలుగు దినపత్రికలో ప్రారంభ సంచిక నుంచి పనిచేశాడు. ఆ పత్రిక లే- అవుట్ రూపొందించడంలో తన ముద్ర వేశారు. మొదటి పేజీ, స్పెషల్ పేజీ రూపొందించడంలో బిట్టుది అందెవేసిన చేయి. తెలుగు పత్రికారంగంలో కొత్త కొత్త లే అవుట్లు డిజైన్ చేయడంలో బిట్టు ప్రముఖ పాత్ర పోషించారు. ప్రస్తుతం స్వేచ్ఛ ( బిగ్ టీవీ) దినపత్రికలో చీఫ్ ఆర్టిస్ట్ గా పనిచేస్తున్నారు. కేవలం పత్రికారంగంలోనే కాక.. చిత్రకళలోనూ బిట్టు తన ప్రతిభను కనబరిచారు. ఎన్నో గొప్ప చిత్రాలు, ప్రముఖుల చిత్రాలు బిట్టు కుంచె నుంచి జాలువారాయి. అందరితోనూ కలివిడిగా ఉంటూ ఎంతో మందికి పని నేర్పించిన బిట్టు హఠాత్తుగా ఈ లోకాన్ని విడిచి వెళ్లడం బాధాకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు గుర్తు చేసుకున్నారు. రాజేష్ అలియాస్ బిట్టు హఠాన్మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేశారు. చిన్న వయసులోనే చిత్ర కళల్లో రాణించి అనేక మీడియా సంస్థల్లో ఆర్టిస్టుగా పనిచేసిన రాజేష్ హఠాన్మరణం బాధాకరమని పేర్కొంటూ,రాజేష్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## మిలస్ వరల్డ్ పోటీలకు భారీగా ఏర్పాట్లు

**మొదటిపేజీ తరువాయి..**

ఆదేశించారు. కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. డీజిపి జితేందర్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఇతర అధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న వివిధ దేశాల సుందరీమణుల రాక ప్రారంభమయింది. ఈ మిస్ వరల్డ్ పోటీల కంటెస్టర్లు ఈ నెల 6 వ తేదీ నుండి హైదరాబాద్ కు చేరుకుంటారు. మిస్ కెనడా మిస్ ఎమ్మా డీనా కాథరిన్ మోరిసన్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు శనివారం సాయంత్రం చేరుకున్నారు. శంషాబాద్ కు చేరుకున్న మిస్ కెనడా కు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల ప్రకారం అధికారులు ఘన స్వాగతం పలికారు.




## యడాదికి రెండుసార్లు అన్వేల్ చార్జెస్ వసూలు చేస్తున్న ఆక్సిస్ బ్యాంక్

**సామాన్యుని నడ్డి విరుస్తున్న ప్రైవేట్ బ్యాంకులు**

**వీరి మూలంగా సిబిల్ పడి పోతుంది అని వినియోగదారుల ఆవేదన**

**ఖాతాలో తక్కువ రూపాయలు ఉంటే చార్జీలు వసూలు**

**ప్రైవేట్ బ్యాంక్స్ ల ఇస్టారాజ్యం**

**కస్టమర్లని పట్టించుకోని వైనం**

**చదువు వచ్చిన వాని పరిస్థితి ఇలా ఉంటే చదువురాని వారి పరిస్థితి ఏలా**

**మీ ఇష్టం ఉంటే ఖాతాఉంచుకోండి లేకుంటే క్లోజ్ చేసుకోండి అంటూ మాట్లాడుతున్న బ్యాంక్ అధికారులు**

**ఏమైనా అంటే ఆర్బీఐ రూల్స్ అంటూ ఖాతా లో అమౌంట్ కటింగ్ చేస్తున్న బ్యాంక్ లు**

**ప్రతి ప్రైవేట్ బ్యాంక్ వినియోగదారుల ను పట్టించుకోని వైనం**

జగిత్యాల ,మే 3,(ప్రజాజ్యోతి) ప్రైవేట్ బ్యాంక్స్ ఆర్బిఐ రూల్స్ పాటిస్తూన్నాము అని అంటు వివిధ ప్రైవేట్ బ్యాంక్ వాళ్ళు నానా విధాలుగా పన్నులు వసూలు చేసుకుంటున్నారు తాజాగా జగిత్యాల పట్టణంలోని ఆక్సిస్ బ్యాంక్ వాళ్ళు ఒక సంవత్సరం లో రెండు దపాలుగా అన్వేల్ (సంవత్సర) చార్జెస్ అని కట్ చేసుకున్న వైనం వివరాల్లోకి వెళితే ఆక్సిస్ బ్యాంక్ కస్టమర్ భాగ్యలక్ష్మి అనే ఆవిడ ఖాతా నుండి రెండు సార్లు అన్వేల్ చార్జెస్ అని డబ్బులు కట్ చేసుకున్నారు వారు వెళ్లి బ్యాంక్ అధికారులకు తెలుపగ వారి నుండి సరియేన సమాచారం రాలేదు ఈ విషయాన్ని బ్యాంక్ అధికారులకు పెన నెల మార్చ్ నుండి ఇప్పటి నెల వరకు 5 సార్లు లెటర్ ద్వారా వినతి పత్రాన్ని మరియు మెయిల్ ద్వారా విన్నవించుకున్న గాని వారి వద్దనుండి సరియేన సమాధానం రాలేదు అని మా ప్రతినిదికి తెలిపారు

చదువుకున్న వాల్ల పరిస్థితి ఇలా ఉంటే అంటే చదువు రాని వారి పరిస్థితి ఏమిటి అని ప్రశ్నిచారు దీనిపై మా ప్రతినిధి బ్యాంక్ వారిని సంప్రదించగా వారు మేము పై ఆఫీస్ వారికి మెయిల్ చేసాము వచ్చాక పూర్తి వివరాలు అందచేస్తాము అని తెలిపారు అలాగే కొన్ని బ్యాంక్ లలో ఎవరైనా లోన్స్ తీసుకొని కట్టిన వారి వారి అకౌంట్ ల నుండి డబ్బులు కట్ చేసుకున్న కానీ మీరు డబ్బులు ఎందుకు కట్టడం లేదు మీ ఇంటికి నోటీసులు అంటిస్తాము అని బెదిరింపులకు రికవరీ ఏజెంట్స్ మాట్లాడుతున్నారు అని ఇంకో బాధితుడు తెలిపారు కొందరు లోన్స్ క్లోజ్ చేసుకున్నా కానీ మళ్ళీ రికవరీ ఏజెంట్స్ నుండి ఫోన్ బెదిరింపు కాల్స్ వస్తున్నాయి అని ఇంకొకరు తెలిపారు ఇలాంటి విషయాలను బ్యాంక్ అధికారులకు తెలిపిన కానీ పట్టించుకుంటలేరు అని వాపోతున్నారు ఈ విషయన్ని బ్యాంక్ అధికారులకు




,రీజియన్ ఆఫీస్ లకు కానీ ,సంబంధిత శాఖ అధికారులకు పోన్ చేసిన కానీ టోల్ ఫ్రీ నబర్లకు పోన్ చేసున కానీ అసలు కస్టమెర్ల ను పట్టించుకోవడం లేదు అని మా ప్రతినిదికి తెలిపారు మాకు న్యాయం జరిగేవరకు పోరాడుతాను అని మాకు జరిగిన అన్యాయాన్ని వేరే వారికి జరగుండా చూస్తాను అని ఈలా జరుగుతున్న విషయాన్ని బ్యాంక్ అమ్బుడ్స్ మెన్ కు కంపాలెంట్ చేస్తాను అనితెలిపారు ఇలాంటి సంఘటనలు ఈ ఒక్క బ్యాంక్ లోనే కాదు కొన్ని ప్రైవేట్ బ్యాంక్ లలో కూడా జరుగుతుంది అని తెలిపారు ఇంకా కొన్ని ప్రైవేట్ బ్యాంక్ లలో వచ్చిన కస్టమర్లను కూడా పట్టించుకోవడం లేదని మా ప్రతినిదికి తెలిపారు కొన్ని కొన్ని బ్యాంక్ లలో ఖాతాలో అమౌంట్ తక్కువగా ఉంటే,అమౌంట్ లేకుంటే పెనాల్టీలను విధిస్తున్నారు అని అన్నారు వీటిపై ఆర్బీఐ శ్రద్ధ వహించి కౌస్టమర్లని ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

## ఎస్ ఎస్ సి రిజల్ట్స్ లో టాప్ మార్క్స్ సాధించిన త్రివేణి విద్యార్థులను అభినందించిన రాష్ట్ర మంత్రి మరియు జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: స్థానిక 2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్,చేనేత శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అభినందించారు. పాఠశాల





ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంత్రి కి వివరించారు. మే 3వ తేదీ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ని కలవడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఈ రిజల్ట్స్ లో విజయం సాధించిన విధంగా జీవితంలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యువి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాష్మీన్ 586, కే సరయు 584, పూజిత లక్ష్మి 582, జె లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560 కి పైగా 20 మంది విద్యార్థులు 550 కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎస్ఎస్సి లో టాప్ గ్రేడుల సాధనకే పరిమితం కాక జాతీయస్థాయి పోటీ పరీక్షలైన ఐఐటి, నీట్ , జె ఎస్ ఓ, ఎన్ టి ఎస్ సి ఒలంపియాడ్ వంటి రేపటి పోటీ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

**మొదటిపేజీ తరువాయి..**

హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం, యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు- తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీ-ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు.

## తమిళ జాలర్లపై సముద్ర దొంగల దాడి

మొదటిపేజీ తరువాయి..

పడుతుండగా శ్రీలంక సముద్రపు దొంగల గ్యాంగ్ దాడి చేసింది. ఈ దాడిలో 17 మంది గాయపడ్డారు. కోడియక్కరైకి ఆగ్నేయంగా ఫైబర్ బోట్‌లో సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులపై స్పీడ్ బోట్‌లో వచ్చిన ఆరుగురు దొంగల ముఠా పదునైన ఆయుధాలతో దాడి చేశారు. తర్వాత ఏ÷ూ పరికరాలు, ఫిషింగ్ వలలను దోచుకున్నారు. దొంగిలించిన వస్తువుల విలువ దాదాపు రూ. 10 లక్షలు బాధిత మత్స్యకారులు తెలిపారు. ఒడ్డుకు తిరిగి వచ్చిన తర్వాత గాయపడిన 17 మంది మత్స్యకారులు చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు.


## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి

హిమాయత్ నగర్‌లో పంపిణీ ప్రారంభించిన మంత్రి



హైదరాబాద్,మే3(ప్రజాజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967